సెప్టెంబర్ 2005  Rs. 12 /-

చందమామ

జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి

G-man

39.59 Lakh



National Readership Studies Council's latest survey- Out of 301 magazines in India Telugu occupies the third position And that position is for SWATI WEEKLY.

SWATI SAPARIVARA PATRIKA has endeared herself to the hearts of 39.59 lakh readers and in every village and town of Andhra Pradesh.

It is Scintillating Victory.
Unparalleled Glory. Inevitable Crowning.

Telugus are in every country in the world.
Telugus are in every state of India.
Swati is the identity of Telugus.
Swati is the darling of every Telugu.

It's an honour bestowed for 20 years of hardwork Infectious enthusiasm and dedicated efforts.

For making this great victory possible
We Salute Telugu Language
We Salute Telugus
We Salute all Telugu Readers.

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY



స్వాతి **Swati** స్వాతి



చందమామ
నవంబర్ 2005 సంచిక

పిల్లల ప్రత్యేక సంచిక

కథలూ, చిత్రాలూ/వర్ణచిత్రాలూ పంపండి!
(6-15 ఏళ్ళ వయసు) బాలరచయితలకూ -
చిత్రకారులకూ ఆహ్వానం!

కథలు

• ఒక్కొక్కరు 3 ఎంట్రీలవరకు పంపవచ్చు. • ఎంట్రీలు చందమామ వెలువడుతూన్న ఏ భాషలోనైనా ఉండవచ్చు. • 500 పదాలకు మించకూడదు. • చక్కని పేరు పెట్టండి. • ఎంపికయిన కథలను అన్ని భాషలలోనూ ప్రచురిస్తాం.



చిత్రాలు

• ఒక్కొక్కరు 3 ఎంట్రీల వరకు పంపవచ్చు. • మినిమం సైజు 15x10 అంగుళాలు. • మన పురాణాలలోని ఏదో ఒక ఘట్టాన్ని, దృశ్యాన్ని చిత్రంగా/వర్ణచిత్రంగా వేసి, క్లుప్తమైన వివరణతో పంపాలి. • ఎంట్రీల ఆధారంగా ఎంపికయిన చిత్రకారులు, కథలకు బొమ్మలు వేయడానికి చెన్నయ్ రావడానికి సిద్ధంగా ఉండాలి. • ప్రయాణం ఖర్చులు ఇస్తాం.



ఇతర నిబంధనలు

• మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో (కలర్) ఒకటి జతచేయాలి. • మీ పేరు, వయసు, (పుట్టిన తేదీ) చదివే తరగతి, పాఠశాల, పిన్ కోడ్‌తో సహా మీ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్, ఎంట్రీల వివరాలు విడిగా ఒక పేపర్ మీద రాసి జతపరచాలి. • ఎంట్రీలు మీరే స్వయంగా, మరెవ్వరి సాయం లేకుండా రాసినవి/వేసినవి అని తల్లిదండ్రులు ధ్రువపరుస్తూ సంతకం చేయాలి.
• కవరు మీద: పిల్లల ప్రత్యేక సంచిక అనిరాయాలి.

ఎంట్రీలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: సెప్టెంబర్ **15, 2005**

చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.


చందమామ సంపుటి: 58 సెప్టెంబర్ 2005 సంచిక:9


ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు







SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00
చందా డబ్బు డిమా ండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మ నిఆర్డర్ ద్వారాగానీ
'చందమా మ ఇండియా లిమిటెడ్'పేరిట పంపండి.

For booking space in this magazine please contact:
CHENNAI Shivaji : Ph : 044-22313637 / 22347399
Fax: 044-22312447, Mobile : 9841277347
email : advertisements @chandamama.org
DELHI : OBEROI MEDIA SERVICES, Telefax (011) 22424184
Mobile : 98100-72961, email : oberoi@chandamama.org



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

ఆదర్శ ఉపాధ్యాయుడు!

జన్మనిచ్చిన తల్లితండ్రుల తరవాత విద్యనేర్పిన గురువును దైవసమానంగా భావించి గౌరవించాలని మన శాస్త్రాలు చెబుతున్నాయి. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్ని విధాలా ఆదర్శ ఉపాధ్యాయుడిగా కీర్తిగాంచారు. ఆయన అసమాన పాండితీ ప్రకర్షను, మేధాసంపదను అచ్చెరువొంది, విదేశ విశ్వవిద్యాలయాలు ఉపన్యసించడానికి ఆయన్ను ఆహ్వానించాయి. భారత రాష్ట్రపతి పదవిని అలంకరించిన తొలి విద్యావేత్తగా, ఆ పదవికి గౌరవం సమకూర్చిన మహనీయుడాయన. అందుకే, యేటా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

తనకున్న జ్ఞానాన్ని ఇతరులకు పంచేవారు ఉపాధ్యాయుడు. మానవ జీవితానికి సార్థకత సమకూర్చి, వన్నెతెచ్చే ఉన్నతమైన విలువలను, ఉదాత్త భావాలను విద్యార్థుల హృదయాలకు హత్తుకునేలా చేసి, వారిని ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దారి చూపేవాడే ఆదర్శ ఉపాధ్యాయుడు!

మనదేశంలో ఒకప్పుడు గురుకుల విద్యావిధానం ఆచరణలో ఉండేది. విద్యార్థుల హృదయాలలో జ్ఞానజ్యోతులు వెలిగించి, వారిలో నిద్రాణమైవున్న శక్తియుక్తులను తట్టిలేపి, ఉత్తమ మానవులుగా తీర్చిదిద్దేవారు గురువు. డా. సర్వేపల్లి మాటల్లోనే చెప్పాలంటే-ఉపాధ్యాయులు మిగిలినవారికన్నా శ్రేష్ఠమైన ప్రజ్ఞానిధులై ప్రతిభావంతులై ఉండాలి. ధర్మం, మంచితనం పట్ల ప్రగాఢ విశ్వాసం; విద్యార్థుల పట్ల నిజమైన ప్రేమ కలిగి ఉండాలి. అప్పుడే ఉపాధ్యాయులంటే విద్యార్థులకు గౌరవాభిమానాలు ఏర్పడుతాయి.

ఒక సంప్రదాయం ఏర్పడాలంటే కొన్ని శతాబ్దాల చరిత్ర అవసరమవుతుందంటారు. గురుశిష్యుల సంప్రదాయం మనదేశంలో అతి ప్రాచీనకాలం నుంచి వస్తున్నది. ఈ సత్సంప్రదాయం ఆధునిక కాలానికి సైతం వర్తించేలా, ఉపయోగపడేలా ఉండడం విశేషం!

సంపాదకుడు : **విశ్వం**





పాఠకులకు కథల పోటీ (ఫిబ్రవరి)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



తండ్రి ప్రేమ

తన నలుగురు కొడుకులలో ఒకణ్ణి దత్తు తీసుకోవాలన్న మిత్రుడు ధనశేఖరుడి కోరిక విన్న గుణశేఖరుడు వక్షనం షీంచాడు. ధనశేఖరుడు ఆశ్చర్యంతో, ''నీ కొడుకులలో ఒకరికి కలుగనున్న అద్భుత అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలనుకుంటున్నావు?'' అని అడిగాడు.

అందుకు గుణశేఖరుడు తలపింకిస్తూ, ''మిత్రమా, నా పిల్లలలో ఒకణ్ణి దత్తు తీసుకోవాలన్న నీ మంచి మనసుకు అభినందనలు. అయితే, పేదరికంలోనూ నా నలుగురు కొడుకులకూ ఏ కొరతా లేకుండా చూసుకుంటున్నాను. వాళ్ళు బుద్ధిగా చదువుకుంటూ కలిసిమెలిసి ఉన్నారు. నీకు దత్తు ఇచ్చి, వారిలో ఒకణ్ణి వేరు చేయలేను. నన్ను క్షమించు. అదృష్టం బాగుంటే వాళ్ళే రేపు జీవితంలో కష్టపడి పైకిరాగలరు. ఇక సంతానంలేని నువ్వు దత్తు తీసుకోవాలనుకుంటున్నావు గనక, ఓ అనాథ బాలుణ్ణి దత్తు తీసుకో. వాడికి తండ్రిలేని కొరత తీరుతుంది. నీ పిట్లగ్రువూ దరాలతో ఉండగలవు. మీ ఇద్దరికీ సంతోషంగా ఉంటుంది,'' అన్నాడు.

ధనశేఖరుడు మిత్రుడి చేతులు పట్టుకుని, ''నా వద్ద ఉన్న ధనం కన్నా నీ తండ్రిప్రేమ చాలా గొప్పదని నిరూపించావు. నీ సలహాను తప్పక పాటిస్తాను,'' అని చెప్పి సంతోషంగా అక్కడి నుంచి బయలుదేరాడు.

ఎఖ. చరణ్ తేజ, S/o. ఎఖ. మునీంద్ర
28-169, సీ క్రాఖ రావు నగర్ కాలనీ
చిత్తూరు. (ఆం.ప్ర)



ధర్మవిజయం

కొపివరం అనే గ్రావు ంలో, రాయ్పు ఢు అనే ధనవంతు ఢు ండేవాఢు . ధనంతో పాటు అయ్ర నకు గ్రావు ంలో ఎన్నో పింటపొలాలు న్నాల్రు . ఆ పొలాలన్నింటినీ ఆయ్ర న పేట్బు బడి పేట్టి, ‒బద రైతుల చేత సాగు చేయ్రు ంచేవాఢు . రైతు లందర్పూ విశ్వాసింగా ఆయ్ర న్నో జవీ ందార్ర లా కొల్రు స్తూ, ఏలోటూ లేకుండా సు ఖంగా జీవించసాగార్ర .


రాయుడి పూర్వీకులు గొప్ప మల్లయోధు లు . రాయ్పు ఢు కూడా స్వయ్ర ంగా వు ంచి మల్లయోధుడు. ఆయన తన పూర్వీకులను సింస్మరించు కుంటూ , ప్రతియే టా వు ల్ల య్పు ద్ధ పోటీలు పేట్టి బహు వు తు లిచ్చి, వు ల్లలన్ర ప్రోత్సహించడం చేత రాయ్పు డి ‒బర్ర అందరికీ తెలియ్ర సాగింది.

కాపివరం, ఉప్పిలపాఢు జవీ గ్రావూ ల్లో ఒకటి. రాయ్పు డి గు రించి ఉప్పిలపాడు జవీ ందార్ర క ష్ణభూ పతి విన్నాఢు . అయ్ర న దివాను తో, ''కాపివరం వు న జవీ లోనిదే కదా! కాని, రాయ్పు ఢు వు నకన్న ఎక్కువబర్ర ప్రఖ్యాతు లు సింపాదిస్తున్నాడని విన్నాన్ర . దాన్ని అలా సాగనిస్తే, వు నకన్నఅతఢు చు ట్టు పిట్ల గొప్ప ప్రసిద్ధుడై పోతాఢు . వు నం జవీ ందార్లం కనక అతడి పొలాన్ని చేజిక్కించు కునే మార్గమేదైనా ఆలోచించండి,'' అన్నాడు.

దానికి దివాను వినయ్ర ంగా, ''ప్రభూ ! ఇటు వంటివాటిల్లో కయ్ర య్యు కన్నా వియ్ర య్యే మేలు. రాయుడికి ఒక్కర్తే కుమార్తె, మంచి సౌందర్యవతి అని విన్నాన్ర . వు న య్పు వ రాజుకు కూడా పేళ్ళీఢు వచ్చింది. రాయ్పు డి కూతు ర్ని కోడల్ని చేస్ప కోండి,'' అని సిలహా ఇచ్చాఢు .

క ష్ణభూ పతికి ఈ సిలహానచ్చింది. ఆయ్ర న అట్టహాసంగా బయల్దేరి కాపవరం వెళ్ళాడు. రాయ్పు ఢు ఆయ్ర నన్ర సాదరంగా ఆహ్వానించాఢు . క ష్ణభూ పతి, రాయ్పు డితో కొంతసుపి గ్రావు పిరిస్థితిని గు రించి వూ ట్లాడి, తనతో వియ్ర య్యవు ందవలసిందిగా కోరాఢు .

డా. జొన్నలగడ్డ మార్కండేయులు



ఇందుకు రాయుడు మందహాసం చేసి, "ప్రభూ! మీరు జమీందారులు; నేను సామాన్యుణ్ణి. జమీందారీ వంశంలో నా కూతురును ఇవ్వదలేదని, నేను భావిస్తున్నాను. మరో విషయమేమిటంటే – నా చెల్లెలి కుమారుడికి ఇచ్చి చేయాలని చిన్నతనం నుంచి అనుకున్నాము. ఆ ప్రకారం కొద్ది రోజుల క్రితం నిశ్చయ తాంబూలం పుచ్చుకున్నాం, మన్నించండి," అన్నాడు.

జమీందారుకు ఈ జవాబు వింటే చాలా కోపం వచ్చింది. పక్కనున్న దివాను, "రాయుడూ, సిరిరామోకాలొడ్డటమంటే ఇదే! రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా?" అన్నాడు.

రాయుడు భయపడి నీళ్ళు నములుతూ, "నన్ను కొంచెం ఆలోచించుకోనివ్వండి," అన్నాడు.

జమీందారు సరేనని తనపరివారంతో వెళ్ళిపోయాడు. కొంతసేపు సావధానంగా ఆలోచించాక, రాయుడికి, జమీందారు గురించి అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదనిపించింది. ఒక మంచి ముహూర్తం చూసి, తన కుమార్తె వివాహం మేనల్లుడితో జరిపించేశాడు.

జమీందారు ఇది చాలా అవమానంగా భావించాడు. ఆయన దివానుతో, "వియ్యం అందుకోవడానికి తిరస్కరించి మరో సంబంధం చూశారు కదా? నాక్కావలసింది, రాయుడి ఆస్తిగాని, అతగాడి కూతురు కాదని, మీకు బాగా తెలుసు. నేడే ఆ పొగరుబోతు ఆస్తిపాస్తుల్ని స్వాధీనపరచుకుంటున్నామని ప్రకటించండి," అన్నాడు ఉగ్రుడై పోతూ.

జమీందారు మాటల్లో ధ్వనిస్తున్న పట్టుదల చూసిన రాజు శాంతివర్మ అక్కడేమున్నాడు. అతడు తండ్రితో, "నన్ను అల్లుడిగా తిరస్కరించినందుకు, ఆ రాయుడికి నేనే బుద్ధి చెబుతాను. అందుకు నేనో ఉపాయం ఆలోచించాను," అన్నాడు.

అదేమిటన్నట్టు జమీందారూ, దివానూ, శాంతివర్మకేసి చూశారు. అప్పుడు శాంతివర్మ, "మల్లయుద్ధంలో నన్ను మించినవారు లేరు కదా! వయసు మళ్ళిన ఆ రాయుడిని సునాయాసంగా ఓడించగలను. మల్లయుద్ధ నియమం ప్రకారం, నేను రాయుడిని పోటీకి ఆహ్వానిస్తాను. నాతో ఓడిపోతే, రాయుడు తన ఆస్తి నా పరం చేయాలని నియమం పెడతాను. ఇది అన్యాయమనిపించినా–మన

ఇద్దరి పిగ తీరడానికి అన్యాయు ంలా పేక్షి కనిపించని చక్కని ఉపాయ్ర వు ది,'' అన్నాడ్రు.

జవీు ందార్రు , అందు కు సింతోషింగా అంగీకరించాడ్రు .

అను కున్న ప్రికారం ఉగాది వు ల్లయ్రు ద్ధ పోటీలలో పేద్ద ప్రితిఘటన లేకుండా శాంతివర్మ విజేతగా నిలిచి, ''ఈ పోటీల్రు సింత ప్తిగా వ్రు గియా లంటే, రాయ్రు డ్రు నాతో తలపడి గెలవాలి. రాయ్రు డ్రు గనక నెగ్గితే, ఆయనను ఇకపై సాటి జమీందారుగా అంగీకరిస్తాన్రు . ఓడిపోతే ఆస్తీ స్వాధీన పిరిచి సావూ న్య వ్ోర్ర డిగా జీవించాలి!'' అన్నాడ్రు .

ఇది వింటూ సేాంు ´కులలో మ్రున్న రాయ్రు డి రైతులూ, గ్రామస్థులూ, ఇది అన్యాయ వు ంటూ అరిచార్ర . ఇది చూ సీ జవీు ందార్ర కోపంతో రెచ్చిపోబోతుంటే, రాయుడు అంద రినీ వారించి, ''జవీు ందార్ర ప్రిభు మ్రారు కోపిగించు కోనవసిరం లేదు . నాకు వయ్రు స్రు వు శ్చైనా వు ల్లయ్రు ద్ధ నీతి ప్రికారం శాంతి వర్మతో పోర్రు కు సిద్ధంగా మ్రున్నాన్రు . ధర్మం జర్రు స్తుందని, నా నవు ్మకం!'' అంటూ వ్రు ంద్రు కు వచ్చాడ్రు .

నెరిసిన వీు సాలతో వయ్రు స్రు వు శ్చైనప్పి టికీ ఎంతో గంభీరంగా వింత తేజస్సుతో తన ఎద్రు టికి వచ్చిన రాయ్రు డిని చూ డగానే శాంతి వర్మ ఒక్క ´ణం ఉలిక్కి పిడ్డాడ్రు . ''ధర్మం జర్రు స్తుంది! ధర్మం జర్రు స్తుంది!'' అన్న వూ టలు ఆయన చెవిలో మారుమోగసాగాయి.

రాయ్రు డికి, శాంతివర్మకు వు ల్లయ్రు ద్ధం ప్రారంభమైంది. ఐతే, విచిత్రంగా శాంతివర్మ మొదటి పట్టులోనే నేలకరిచాడు. ఇందుకు శాంతివర్మ ఎక్కడలేని ఆశ్చర్యంతో జనం కేసీ ఒకసారి చూ సీ, ''వయ్రు స్రు , బలం, శి´ణ అంటూ ఏ విధంగా చూసినా, నేనే గెలిచి తీరవలసింది. కానీ, రాయ్రు డి చేతిలో ఒక్కగా నొక్క పిట్టులో నేలకొరిగాన్రు . ఇంద్రు కు బహ్రి శా ఆయ్రు న ధర్మబలవే్రు కారణం కావచ్చు!'' అన్నాడ్రు .

జవీు ందార్ర క ష్ణిభూ పితి, ఊహించని ఈ పిరిణావూ నికి వు నస్రు లో బాధపిడ్రు తూ నే, చేసేది లేక రాయ్రు డిని అభినందించి, కువూ ర్ర డితో ఉప్పలపాడు తిరిగి వెళ్ళిపోయాడు. రాయుడు ఎప్పటిలాగే రైతులను ఆదరిస్తూ, చాలాకాలం స్రు ఖంగా జీవించాడ్రు .





బతుకుబాట!

ప్రత్తిపాడు లో నివసించే కనకమ్మకు, సత్తెయ్య ఏకైక సంతానం. లేకలేక పుట్టిన కొడుకని అపురూపంగా పెంచింది. వాడికి అయిదేళ్ళు తిరగకుండానే తండ్రి హఠాత్తుగా కాలం చేయడంతో, తల్లి వాణ్ణి మరింత గారాబంగా చూసుకోసాగింది.

సత్తెయ్య స్వతహాగా మంచివాడేకానీ, చుట్టూ చేరిన దుర్వ్యసనపరులైన స్నేహితుల కారణంగా వృథా ఖర్చులు పెడుతూ, ఉన్న కాస్తి ఆస్తిని కర్పూరంలా కరిగించసాగాడు. తల్లి హితబోధలు వాడి తలకెక్కేవి కావు. వాడికి ఇరవయ్యేళ్ళు వచ్చే సిరికి, కొడుకు ఎలా బ్రతుకుతాడో అన్న దిగులుతో కనకమ్మ కూడా కన్నుమూసింది.

ఆ తర్వాత కొద్ది కాలానికి ఉన్న ఆస్తి, ఇల్లు మొత్తం దుబారాగా ఖర్చు పెట్టి కట్టు బట్టలతో మిగిలాడు సత్తెయ్య. వాడికి ఎలా బతకాలో తోచిందికాదు. ఉన్న ఊరిలో అడుక్కు తినలేక పుట్టెడు దిగులుతో పొరుగూరు బయల్దేరాడు. అక్కడ కూడా వాడికి ఆకలి తీరేంతగా మెతుకు పుట్టలేదు. ఆకలితో, నీరసంతో ఊరొదిలి బయల్దేరాడు. ఇలా బతికేకన్నా చనిపోవడమే మంచిదన్న ఆలోచన వచ్చింది వాడికి.

దారిలో ఒక చింతచెట్టు కింద కూర్చుని చిల్లర లెక్క పెట్టుకుంటున్న ముసలి అవ్వ, సత్తెయ్యను చూసి చెట్టు నీడకు రమ్మన్నట్టుగా చెయ్యి ఊపింది. వాడు, ఆమెను సమీపించగానే అవ్వ, "ఏమిటి, నాయనా! మిట్టమధ్యాహ్నం పూట ఎర్రటి ఎండలో తిరుగుతున్నావు?" అంటూ వాడిపోయిన వాడి ముఖం కేసి పరీక్షగా చూసి, "ఇవిగో, ఈ రెండు సీతాఫలాలు తిను," అంటూ పక్కనున్న బుట్టలోంచి పళ్ళు తీసి ఇచ్చింది ఆప్యాయంగా.

సత్తెయ్య పళ్ళు తీసుకోవడానికి సంశయిస్తూ, "నా దగ్గర అణా డబ్బులు కూడా లేవే!" అన్నాడు నీరసంగా.

నందిరాజు పద్మలతా జయరాం

"పోనీలే నాయనా! డబ్బులు వద్దు. నా మనవడివంటి వాడివి, తీసుకో!" అన్నది అవ్వ.


సిత్తయ్య రెండు పళ్ళు తిని, అవ్వ ఇచ్చిన మంచి నీళ్ళు తాగాడు. అవ్వ కాసేపు తనలో తను ఏదో గొణుక్కుని, "చూడు నాయనా, నాకు ఎనభైఏళ్ళు నిండాయి. కొడుకులూ, మనవలూ అందరూ నా ముందే, ఆ దేవుడి దగ్గరకు వెళ్ళిపోయారు. నాక్కూడా పిలుపు వచ్చేవరకూ బతకాలిగదా! అందుకే ఈ పళ్ళమ్ముకునే బతుకుబాట పట్టాను!" అంటూ బుట్ట నెత్తిన పెట్టుకుని, కర్ర ఊతంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

సిత్తయ్య, ఆ ముసలవ్వకు బతుకు మీద మున్న ఆశకు ఆశ్చర్యపడుతూ ముందుకు సాగి, ఒక చిట్టడవిలో నడవసాగాడు. కొంత దూరం నడిచాక హఠాత్తుగా ఒక చెట్టు మీది నుంచి విరిగిన కొమ్మలు నేలమీద పడడం చూసి, వాడు తల పైకెత్తి చూశాడు. ఒక పన్నెండేళ్ళ కుర్రవాడు కొమ్మలు నరుకుతూ కనిపించాడు.

వాణ్ణి చూసి జాలిపడిన సిత్తయ్య, "ఏరా, అబ్బీ! ఇంత చిన్న వయసులో ఇంత బండ చాకిరీ ఎందుకురా, నీడపట్టున ఇంటి దగ్గర ఉండక," అన్నాడు.

కుర్రవాడు కొమ్మల్లోంచి తలవంచి సిత్తయ్యకేసి చూస్తూ, "అయ్యా! ఇంటి దగ్గర కూర్చుంటే తిండి ఎవరు పెడతారు. ఈ కట్టెలమ్ముకున్న పైసలతోనే, నాకు ఇంత తిండి దొరుకుతుంది. అమ్మా, అయ్యా లేరు. కష్టపడి నా పొట్ట నేనే పోషించుకోవాలి," అన్నాడు.

ఆ జవాబు సిత్తయ్య మనసును ఎంతగానో కలవరపరిచింది. కడుపు నింపుకోవడం



కోసం కష్టపడుతూన్న ముదుకాళ్ళ ముసలవ్వ, అనాథ బాలుణ్ణి గురించి ఆలోచన రాగానే, తన దీనస్థితికి తనే కారణమన్న నిజం వాడికి తెలిసివచ్చింది. వెంటనే వాడు వెనక్కు తిరిగి తన ఊరు దారిపట్టి, తిన్నగా ఊరు పెద్ద పరాంకుశం ఇంటికి వెళ్ళాడు.

ఆ సమయంలో ఇంటి వసారాలో కూర్చుని ఉన్న పరాంకుశం, సత్తెయ్యను చూస్తూనే, "ఏరా, సత్తెయ్యా, ఏమిటి సంగతి?" అని అడిగాడు.

సత్తెయ్య, ఆయనకు రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెట్టి, "అయ్యా, మీరు మా అయ్యనెరుగుదురు. ఆయన ఇచ్చిపోయిన కొద్ది ఆస్తినీ, బుద్ధిమాలిన వ్యసనాలకు ఖర్చు పెట్టేశాను. ఇప్పుడు పొట్టపోసుకునేందుకు, మీరు ఏ కూలీనాలీ పని ఇప్పించినా శ్రమపడి చేస్తాను," అన్నాడు.

వాడి మాటలకు పరాంకుశం చిన్నగా నవ్వి, "ఆ కూలీనాలీ పనులు కావాలనుకున్నప్పుడల్లా దొరకమా, సత్తెయ్యా! నీలో ఇలాంటి మంచి మార్పు కోసం, మీ అమ్మ ఎంతగానో ఆశపడింది. నీకు నిజంగా సొంతాన కష్టపడి బతకాలన్న ఆలోచనవచ్చినప్పుడు, నీ పరం చెయ్యమని కొంత డబ్బూ, రెండెకరాల పొలం, నా స్వాధీనంలో వుంచింది. కొంచెం ఆగు!" అంటూ ఇంటిలోపలికి పోయి, డబ్బు సంచీ, పొలానికి సంబంధించిన కాగితాలూ తెచ్చి, సత్తెయ్యకిచ్చాడు.

సత్తెయ్య దాన్ని తీసుకుని గ్రామ పెద్దకు దణ్ణం పెట్టాడు. అప్పుడు గ్రామ పెద్ద, "సత్తెయ్యా, నీలో మంచి మార్పు రాగలదనే మీ అమ్మ ఆశ, ఈ రోజు నిజమయింది. పదిమందిలో పరువుగా బతకాలన్న పట్టుదలతో మంచిమార్గంలో కష్టపడి పనిచేశావంటే మీ అమ్మ ఇచ్చిన ఈ ఆస్తిని పదింతలు చేయగలవు. నువ్వే నలుగురికి బతుకు తెరువు చూపగలవు. ముందట కష్టపడి బతకడం నేర్చుకో," అన్నాడు.

సత్తెయ్య గ్రామ పెద్దకు మరొకసారి దణ్ణం పెట్టి, తల్లి ముందు జాగ్రత్తకు సంతోషిస్తూ, ఆమెకు మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ, కష్టపడి పనిచేస్తూ పదిమందిలో మంచిపేరుతో బతకాలన్న దృఢనిర్ణయంతో అక్కడినుంచి ఇంటిదారి పట్టాడు.






రాకాసిలోయ

పూర్వం బ్రహ్మపురమనే నగరానికి సమీపాన గల అరణ్యంలో కేశవుడనే రైతు యువకుడొకడు పశువులను మేపుకుంటూ ఉండేవాడు. వాడికి తల్లి లేదు, ముసలి తండ్రి మాత్రం ఉన్నాడు. ఆ ముసలివాడు రోజూ ఉదయం పశువుల పాలు పిండి, వాటిని నగరంలో అమ్మి, ఆ వచ్చిన డబ్బులతో ఇంటికి అవసరమైన వస్తువులు కొని తెస్తూండేవాడు.

కేశవుడూ, అతని తండ్రీ అరణ్యం మధ్య ఒక చిన్న పూరిపాకలో నివసిస్తూండేవారు. వారున్న ప్రాంతానికి దాపులో ఎక్కడా గ్రామాలు లేవు. వాళ్ళు ఉంటున్న అరణ్యం చుట్టూతా పెద్ద పెద్ద కొండలుండేవి. కేశవుడు రోజూ తన పశువులను కొండదరికి తోలుకుపోయి, అక్కడ ఉన్న పచ్చిక బీళ్ళలో వాటిని మేపుతూ ఉండేవాడు. అలాంటి సమయాల్లో అతడికి కొండ పైభాగానికి ఎక్కి చూడాలనిపించేది. కాని, తండ్రి అతణ్ణి కొండ ఎక్కవద్దని ఏనాడో శాసించాడు. కారణమేమంటే, ఆ కొండమీది గుహల్లో పెద్ద పెద్ద సర్పాలూ, మృగాలూ, ఎలుగుబంట్లూ ఉంటాయని అతడి నమ్మకం.

ఒకనాడు పశువులను పచ్చికబీటి వైపుకు తోలి, కేశవుడు ఒక చెట్టు నానుకుని కూర్చుని విల్లంబులు తీసుకుని, బాణాలను దూరంగా ఉన్న అడవిచెట్ల బోదెలకూ, కొమ్మలపైన ఉన్న పిట్టలకూ గురిచేసి వదులుతున్నాడు. వాడా విధంగా విలువిద్యాభ్యాసంలో మైమరచి ఉండగా, కొండపాదంలోని రాతిబండల వైపు నుంచి ఒక వికృతమైన ధ్వని వినిపించింది. కేశవుడు భయంతో వణికిపోయాడు, అంతలోనే గుండెనిబ్బరం తెచ్చుకుని, ఆ వికృత



కేశవుడు వింటితాటిని చెవివరకూ లాగి, ఒక బాణాన్ని దాని మీదికి వదిలాడు. బాణం ఝుం అంటూ వచ్చి శరీరాన్ని తాకే లోపల ఆ వింతజంతు మళ్ళీ అక్కడి నుంచి ఎగిరి పక్కకు దూకేసింది. కేశవుడు ఆశ్చర్యపడుతూ మరో బాణాన్ని వింటికి తగిలించబోయేంతలో, అది వాయువేగ మనోవేగాలతో దూకుతూ వచ్చి, కేశవుడి చేతిలో వున్న విల్లంబులను నోటపట్టి దూరంగా విసిరివేసింది.


తనకు ప్రాణాపాయం కలగనున్నదని కేశవుడు భావించాడు. ఆ క్షణంలోనే అతడికి ఎక్కడలేని తెగింపు కలిగింది. అతడు చెట్టుకు ఆనించి వున్న తన చేతికర్రను అందుకోబోయే లోపల, ఆ వింతజంతు మళ్ళీ ఒకసారి సాధువులా తలాడిస్తూ వచ్చి, ముట్టెను అతడి భుజం మీద పెట్టింది.

ధ్వని వచ్చినవైపుకు కళ్ళుతిప్పాడు. చూస్తూండగానే ఒక వింతజంతు అక్కడ ఎత్తుగా వున్న ఒక రాతి మీదికి చెంగున ఎగిరి నిలబడింది. దాని ఆకారం గుర్రాన్ని పోలివున్నది. కాని శరీరం మీద అడవి గాడిదలకు వున్నట్టుగా పెద్ద చారలున్నాయి. ముఖాన పొడవైన ఒకే ఒక కొమ్ము వున్నది.

ఈ వింతజంతువును చూసి కేశవుడు తబ్బిబ్బయి పోయాడు. ఇలాంటి జంతువు మా లోకంలో వున్నదని నా వాళ్ళు ఎన్నడూ వినలేదు. ఇప్పుడేం చేయాలి? బాణం ఎక్కుపెట్టి దాన్ని గురిగా కొట్టగలిగితే బావుండును. ఆ వింతమృగం రాతిమీద నిలబడి తోకతో శరీరాన్ని దులుపుకుంటూ, మెడ మీద పెద్ద జూలును ఎగరవేస్తూ కేశవుడి కేసి తల తిప్పింది. ఇదే మంచి అదననుకుంటూ

కేశవుడు మరింత ఆశ్చర్యపడ్డాడు. ఈ వింతజంతువుకు మానవుల మనోగతాభిప్రాయాలు తెలుసుకునే దివ్యజ్ఞానం వున్నదేమో అనిపించిందతడికి. ఏది ఏమైనా, ఈ వింతజంతువు వాలకం చూస్తూంటే, అది తనకు హాని చేసేదిగా కనబడలేదు. ఆ కారణంవల్ల కేశవుడు ఉత్సాహంగా లేచి నిలబడి దాని వెన్ను మీద అరిచేతితో గట్టిగా చరిచాడు. దానితో ఆ వింతమృగం గుర్రంలా కాళ్ళతో కదను తొక్కుతూ, తల పైకెత్తి పెద్దగా సకిలించింది.

"ఇది బహుశా గుర్రం జాతికి చెందిన జంతువై వుండొచ్చు," అనుకున్నాడు కేశవుడు. ఆ అభిప్రాయం అతడికి కలగగానే, దానిమీద స్వారి చేయాలన్నకోరిక కలిగింది. ఆ వెంటనే



అతడు అవి తోత్సాహింతో ఎగిరి దాని వీపి మీద కూచు న్నాడు.

వింతజంతు మాఈసారి మ రింత పేద్దగా సికిలించి, చిన్న చిన్న అడు గు లు వేస్తూ కొండ కేసీ బయు లు దేరింది. కళ్ళెం, జీనూ లేకుం డానే దీనిమీ ద స్వారి చేయ వచ్చు, అను కు న్నాడు కేశవుడు. కొండను సమీ పిస్తున్నకొద్దీ దాని వేగం క్రమ ంగా హెచ్చ సాగింది. కేశవుడు కింద పడబోయే వాడల్లా దాని జూలు పట్టు కుని ము ందు కొరిగాడు. అదే సమ య ంలో అది బంతిలా ఎగిరి ఒక బండరాయి మీ దికి ఎక్కింది. కేశవుడు భయ పడి పోయా డు. ''ఓహో, ఇది, నన్ను కొండమీ దికి తీసు కు పోవాలని చూ స్తున్నది. అక్కడి గు హల్లో మృ గాలూ, ఎలు గు బంట్లూ... ప్రమా దం!'' అను కుంటూ అతడు దానిమీ ది ను ంచి కిందికి దూ కేశాడు.

కేశవుడు కిందికి దూ క గానే, వింత జంతు మాకూడా రాతిమీ ది ను ంచి కిందికి దూ కి, అతడి చు ట్టూ కదను తొక్కుతూ గిర్రు న తిరగసాగింది. కేశవుడికి ఏమి చేయ ాలో తెలియ లేదు. వాడు కాళ్ళీడ్చుకుంటూ మామూలుగా కూచునేచెట్టువద్దకువెళ్ళాడు. వింతజంతు మాకూడా అతడికి వెనకగా అక్క డికి చేరింది.

కేశవుడు ఆలోచనలోపడ్డాడు. ప్రపంచంలో మా ట ఏమో గాని, తను ఉంటు న్న రాజ్యంలో మ ట్టు కు ఇలాంటి జంతు మాఉన్నట్టు తను ఎన్నడూ వినలేదు. అది కొండ మీ ది ను ంచి తను ఉన్నచోటు కు వచ్చింది. తను స్వారిచే యా లని ప్రయ త్నిస్తే తనను కొండమీ దికి తీసు కుపోవాలని ప్రయ త్నించింది. అంటే, దాని నివాసస్థానం కొండ మీ ద ఎక్కడో ఉండి ఉంటు ంది. దీనిని ఎలాగయి నా పట్టు కు పోయి బ్రహ్మాండంలో అమ్మితే తనకు చాలా ధనం రావచ్చు!

కేశవుడు ఇలాంటి ఆలోచనల్లో తల ము న కలైఉండగా, వింతజంతు మాఆడి పశు మా మందలోకి వెళ్ళి, వాటితోపాటు పచ్చిగడ్డి మే య సాగింది. మొదట్లో, దాన్ని చూ సి బెది రిన ఆవులు క్రమ ంగా భయ ం పోయి, దానితో పాటు కలిసి తిరగసాగాయి. ఆ సాయ ంత్రం వరకూ తన ఆమాలవు ందలో ఉండి, పొ ద్దు స్తమ య సమ య ంలో, ఆ వింతజంతు మా తిరిగి కొండమీ దికి వెళ్లి పోతు ందను కు న్నాడు, కేశవుడు. కాని, అలా జరగలేదు. చీకటి పడు తూ ండగా వాడు మ ందను ఇంటికి

వు ళ్ళించు కు వచ్చేటప్పుడు , అదికూడా వాటి తోపాటు వాడి పై రిపాక దగ్గరకు వచ్చింది. కేశవుడు పిశు మాన్నిటినీ ఒకచోటికి చేర్చి, వాటి చు ట్టూ నెగడువేసి పాకలోకి వెళ్ళిపోయా డు . ఈ వింతజంతు మాసంగతి ఇప్పుడే తన తండ్రితో చెప్పటమా? మాన టవూ ? అని ఆలోచిస్తూనే, వాడు ఆ రాత్రి భోజనంచేసీ హాయి గా నిద్రపోయా డు .


వు ర్నాడు తెల తెల్లవార్ర తూ ండగానే తండ్రి కేశవుడి వు ంచం దగ్గరకు వచ్చి, వాణ్ణి భు జం పెట్టుకుని కుదు పుతూ , "కేశవా, లేలే! ఎంత ప్రమా దం జరిగిపోయి ంది! రాత్రి వు న వు ంద లోకి ఒక తోడేలు వచ్చింది. చుట్టూ నెగళ్ళ వెలుగువున్నా అదెట్లా లోపలికి వచ్చిందో నాకు తెలియ టం లేదు," అన్నాడు ఆదు ర్దాగా.


కేశవుడు ఉలిక్కిపడి లేచి కూచు న్నాడు . వాడికి చప్పున క్రితంరోజు ఆవుమాపు ంద దగ్గిరకు వచ్చిన వింతజంతు మారు ర్త కొచ్చింది. తండ్రి దాన్ని చూ సీ తోడేలను కుంటు న్నాడు ? అతడికి పెద్దతనం వల్ల బాగా చూ పులానక పోయి నా, గు ర్రం అంత ఎత్తు న్న ఆ వింత జంతు వును చూ సీ తోడేలని ఎలా అను కోగ లడు ? ఒకవేళ ఆ వింత జంతు వే రాత్రివేళ తోడేలు గా వూ రి తన ఆవుల్ని చంపీ తిని పారిపోయి ందేమో!

"ఆ తోడేలు ఎన్ని ఆవుల్ని పొట్టన పేట్టుకు న్నది?" అని అడిగాడు కేశవుడు తండ్రిని ఎంతో బాధగా.

"దేవుడి దయ వల్ల అలాంటిదేవీ జరగ లేదు . తోడేలు నన్ను చూ స్తూనే నెగళ్లవు ంట వీ డు గా దూ కి అడవిలోకి పారిపోయి ంది," అన్నాడు తండ్రి.

కేశవుడు ఒక పేద్ద నిట్టూర్పు విడిచి, "నువ్వు చూసింది తోడేలు కాదేమో! నిన్న సాయు ంకాలం వు ందలోకి కొండ వీ దిను ంచి ఒక వి ంతజంతు మావచ్చింది," అంటూ





తండ్రికి దాన్ని గు రించి అంతా వివరంగా చెప్పాడు. అంతా విని తండ్రి ఆశ్చర్యపడు తూ, ''న వ్వా చెప్పిన వింతజంతు వేదీ నాకు వు ందలో కనిపించలేదే! కొండవీ ంచి వచ్చిం దంటు న్నావు జాగర్త! అది జంతు రూ పింలో మన్న ఏ వూ యూ వి రక్కసిల్లు నా కావొచ్చు!'' అన్నాడు.

తండ్రి వూ టలకు కేశవుడు బిగ్గరగా నవ్వుతూ, ''రక్కసేతే నన్ను పిట్టకు పొయ్యే ం దు కు ఆ రూ పింలోనే రావొచ్చుగా, ఈ వింత రూ పిం ఎందు కు ధరించాలి? న వ్వూహా సీంది నిజంగానే తోడేలు, సింహేహం లేదు. వు ంద వెంట మన ఇంటికి వచ్చిన వింతజంతువు రాత్రికిరాత్రే అడవిలోకి వెళ్ళిపోయివుం టు ంది,'' అన్నాడు.

తరవాత తండ్రి పాలకావిడి ఎత్తుకుని నగరంకేసి వెళ్ళిపోయాడు.

కేశవుడు ఆదరా బాదరా వు ఖం కడు క్కుని, స్నానం చేసి చద్ది అన్నం తిని వు ందను కొండదరి పచ్చిక బీడు లోకి తోలు కు పొయ్యే ం దు కు పాకలోంచి బయ టికి వచ్చాడు. ఆవుల్లో కొన్ని అంబా అని అరు స్తూ గంతు లు వేస్తు న్నాయి. కాని, ఎక్కడా వింతజంతు జాడ లేదు.

కేశవుడు ఆవుల వు ందను కొండదరికి తోలు కుపొయ్యి, తను వూ మ్మూ లు గా కూచునే చెట్టు కింద కూచుని, బాణాలు ఎక్కు పెట్టి కొండ వీ దికి ఝూ ం ఝూ ం అని ప్రతి ధ్వనించేలా వదు లు తు న్నాడు. హఠాత్తుగా అతడి వెనక వింతజంతువు వికృతంగా సికిలించిన శబ్దం వినబడింది. కేశవుడు తుళ్ళిపడి వెనక్కు తిరిగి చూశాడు. వింత జంతు మాచెనకకాళ్ళ వీ ద లేచి నిలబడి వు రింత పేద్దగా సికిలించి, అతడి వు ందు కు వచ్చి నిలబడింది.

''వు ళ్ళీ వచ్చావా? నీవూ టే. వు రచి పొయూ ను సు వూ?'' అన్నాడు కేశవుడు, వు నషితో వూ ట్లాడు తు న్న ధోరణిలో. వింత జంతు మాతలాడించింది. కేశవుడి ఆశ్చర్యానికి అంతు లేదు. అంతలోనే అతడికి తండ్రి మాటలు గుర్తుకొచ్చినై. ''ఇదేదైనా మాయా రక్కసీ కాదు గదా?'' అను కున్నాడు వు న సు లో. అతడి మనోగతభావాలు అర్థమైన దానిలా వింతజంతువు గిరుక్కునవెనుదిరిగి ఆవుల వు ందకేసి బయ లు దేరింది. కేశవుడు దానికేసి కొంచెంసేపు అను వూ నంగా చూ సి, విసు క్కుంటూ, అంబు ల పొదిలోంచి

బాణాలు తీసి ఎక్కుపెట్టి, ఈసారి చెట్ల కొమ్మల మీదికి వదలసాగాడు.

ఈ విధంగా కొద్దికాలం గడిచింది. దూరంగా ఎక్కడో గుర్రాలు పరిగెత్తి వస్తున్న చప్పుడయింది. చూస్తుండగానే ఇద్దరు రౌతులు కేశవుడున్న చోటుకు వచ్చి, అతడికేసి వింతగా చూస్తూ, "మహాసేనానీ, ఇక్కడెవ్వడో ఏకలవ్యుడున్నట్టుంది!" అని గట్టిగా కేక పెట్టారు.

"ఏకలవ్యుడా? అయితే ఆలస్యమెందుకు, వేళ్ళు తెగ్గొట్టండి!" అంటూ విలువైన దుస్తులతో, బాగా అలంకరింపబడిన గుర్రాన్నెక్కి మనిషి ఒకడు అక్కడికి వచ్చాడు.

"ఏమిరా ఆ పొగరు! లేచి నిలబడవేం? ఈ వచ్చింది ఎవరనుకున్నావ్? బ్రహ్మమిత్ర మహాసేనాని!" అన్నాడొక రౌతు.

కేశవుడు భయంతో చప్పున లేచి నిలబడి, బ్రహ్మమిత్ర సేనానికి, చేతులెత్తి నమస్కారం చేశాడు.


సేనాని అతణ్ణీ, చెట్టు కింద ఉన్న అంబుల పొదినీ, ధనుస్సునూ పరీక్షగా చూసి మీసం దువ్వుకుంటూ, "ఏరా, నువ్వెవరివి? క్షత్రియుడివా? ఎవరి ప్రాణాలు తీయాలని, ఈ ధనుర్విద్య నేర్చుకుంటున్నావ్?" అని కఠినంగా ప్రశ్నించాడు.

"అయ్యా, నేను రైతుకుర్రాణ్ణి. నాకీ లోకంలో శత్రువులెవరూ లేరు. ఏదో ఉబుసుపోక ఈ విల్లంబులు వెంట తెచ్చుకున్నాను. అదుగో, ఆ కొండదరిని నా ఆలమంద!" అన్నాడు కేశవుడు వినయంగా.

సేనాని తల తిప్పి ఆలమందకేసి చూసే లోపలే, గుర్రపురౌతుల్లో ఒకడు గగ్గోలు పెడుతున్నట్టు గొంతెత్తి, "మహాసేనానీ, చూడండి, చూడండి! పంచకల్యాణి! దేవతాశ్వంలా ఉన్నది!" అంటూ వింతజంతువుకేసి చేయెత్తి చూపాడు.

సేనాని ఆశ్చర్యపడుతూ ఆ వింతజంతువుకేసి ఓ క్షణకాలం చూసి, "అది పంచకల్యాణీ కాదు, దేవతాశ్వమూ కాదు; అడివిగాడిదలా ఉన్నది! అడివిగాడిద అంత ఎత్తు ఉండదే! ఒంటి కొమ్మేమిటి? ఇలాంటి జంతువు ఉంటుందని విననైనా వినలేదే! ఇటు పట్టించుకురండి!" అని భటులకు ఆజ్ఞ ఇచ్చాడు. – (ఇంకా ఉంది)






బేతాళ కథలు

ఊరుమ్మడి స్థలం

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, నువ్వు ఇంత అర్ధరాత్రి వేళ, ఏదో అతి ముఖ్యమైన కార్యసాధనకోసం, ఈ శ్మశానంలో పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు పుసునుడనే రాజు కథ నీకు వినిపించాలనిపిస్తున్నది. అతడి వ్యక్తిత్వం, శక్తి సామర్థ్యాలూ నీకు పూర్తిగా భిన్నమైనవి. నువ్వు అతడిలా ఒక విలక్షణమైన మార్గాన్ని అనుసరిస్తే, కార్యసాధన సిద్ధిస్తుందేమో అన్న సంశయం కలుగుతున్నది. అతడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్పసాగాడు:



పిష్పికదేశానికి రాజు స్రూసన్రు ధ్రు . ఆయ్రు న ఏ పాలకుడూ అనుసరించని ఒక విలక్షణమైన పిద్ధతిలో ప్రిజల సివు స్యలకు ప్రిజలన్రు ంచే పిరిష్కారాలు రాబట్ట చ్రూసువాధ్రు . ఆయ్రు న వ్రూ ర్రు వేషం ధరించి దేశంలోని వివిధప్రాంతాల్రూ తిర్రు గ్రు త్రూ , తన సివు స్యలన్రు సొవ్రూ న్ర్య లకు చెప్పేవాధ్రు . పిరిష్కారానికి వ్రు ంచి ఉపాయం చెప్పినవారికి కానుకలిచ్చేవాడు.

ఒకసారి ఉన్నట్ను ండి రాజవ్రూ త ర్రు క్మిణికి జబ్బ్రు చేసింది. అత్తగారికి జబ్బ్రు చేస్తు కోడల్రు సువచేయ్రు డం, ఆ దేశాచారం. రాజ వంశీకుల క్కూడా అది తప్పదు . పిట్టపిరాణి నందిని అలాసువల్రు చేయ్రు లేక తనకూ జబ్బ్రు చేసిందని మంచమెక్కింది. ఇద్దరికీ వైద్యం మొదలుపెట్టిన రాజవైద్యుడు పుండరీకుడీ విషియ్రు ం తొందరగానే గ్రహించాధ్రు . ఆయ్రు న నందినికి బలానికంట్రూ ఏవో వ్రు ంధ్రు లిచ్చి తొందరగా వెళ్ళిపోయేవాడు. రాజవ్రూ త రుక్మిణికి మందిచ్చి అదెలా పనిచేస్తున్నదీ తెల్రు స్రు కునేంధ్రు కు చాలాసుపిఅక్కడేమాడే వాడు. వైద్యం పనిచేసి రుక్మిణికి నయమ య్యాక, ఆయన ఆమెకు గాలిమార్పు అవ సిరవ్రు నీ, శీతల ప్రాంతంలో కొన్నాళ్ళు గడిపితే తొందరగా కోల్రు కుంట్రు ందనీ అంటే, స్రూస న్రు ధ్రు తల్లిని హివ్రు న్నగరికి పింపాధ్రు .


అత్తగారికిసువల్రు చేయ్రు డానికి తన్రూ హిమన్నగరి వెళ్ళాలని భయపడ్డ నందిని, ఇంకా జబ్బు నటిస్తూనేవ్రుంది. ఆమె జబ్బు నవ్రు ంకాకపొవడం చిత్రంగా తోచి స్రూసన్రు ధ్రు , పిూడరీకుణ్ణి కారణవ్రు డిగాధ్రు .

''ప్రిభ్రూ ! పిట్టపిరాణికి వ్రూ నసీక వ్యాధి అని నా అనుమానం. తమరామె మనసుకు సింతోషం కలిగించే పిని చేయ్రు ండి. త్వరగా కోల్రు కోవచ్చ్రు,'' అన్నాధ్రు పిూడరీకుధ్రు .

స్రూసన్రు ధ్రు , నందినికి పిూడరీకుడన్న వ్రూ ట చెప్పి, ''నేనేం చేస్తే నీ వ్రు నస్రు కు సంతోషం కలుగుతుందో చెప్పు, చేస్తాను,'' అన్నాధ్రు .

ఇది వింట్రూనే నందినికి, పిూడరీకుడిపై కోపంపిట్టి, ''పిూడరీకుధ్రు బొత్తిగా నన్ను పిట్టించ్రు కోలేధ్రు . ఇప్పాధ్రు నా జబ్బు వ్రూ నసిక మంటున్నాడు. మీరాయన్ను తొలగించి మరె వర్నైల్రు నా ఆ స్థానంలో నియ్రు వి ంచండి. నాకు సింతోషంగా వ్రూట్రు ంది,'' అన్నది.

స్రూసన్రు డికి, పిూడరీకుధ్రు చాలా గొప్ప వైద్యుడని నమ్మకం. అయన భార్యకెలా నచ్చ చెప్పాలా అని ఆలోచిస్తూంటే – రాజమాత



హీవు న్నగరి న్ను ంచి అయ్య నకు, ''వు న రాజ వైద్యుడు పుండరీకుడు వైద్యంలో ధన్వంతరికి సాటిరాగలవాడు . ఆయ్య న్న ఘనంగా సిన్మా నించు ,'' అంటూ కబు రంపింది.


భార్య చెప్పిందని పుండరీకుణ్ణి తొలగిస్తే తల్లికి కోపం; తల్లి చెప్పిందని పుండరీకుడికి సిన్మానం చేస్తే భార్యకు కోపం. ఇప్పుడేం చెయ్యాలి? పిూఒన్న డీ సివు స్యకు పిరిష్కార వే వు టా అని ఆలోచిస్తూ, ఒక రాత్రి భూ స్వా వు లా వూ రు వేషిం వేసు కుని పిట్టణంలోకి వెళితే, ఆయసకు దిసపాలుడసే చిన్న వ్యాపారి పిరిచుయ్య వు య్యా ్యత . పిూఒన్ర త్ర తనసివ్ర స్యి అతడికి చెప్పాడు. దినపాలుడు కొద్దిసేపు ఆలోచించి, ''ఇలాంటి సివు స్యి వస్తు ఎవర్ర అబద్ధవూ డు తు న్నారో వారికి ఉ పికారం చేయూ లి. లేదా వారికే ఉపికారం జరిగిందని నవ్ము ంచాలి,'' అన్నాడు .

అవు ర్నాడ్ర రాజు పిూఒన్న డ నందినితో, ''వు నరాజవైద్యుడివీ ద చార్ర ల్ని నియ్య వు ం చాను. ఆయనకు నువ్వంటే చెప్పలేనంత అభివూ నవు ని తెలిసింది. నీ జబ్బు పేళ్లి తెలియ్య దట. అందు కని అవ్మ, అనారోగ్యం గామన్నా సిరే కోడలు త నకూఒవలు చేసీ తీరాల్సిందే అని పిట్టుపిడితే కాదనడం నీకు కష్టివు మవు ందని, ఆయ్య న ఇంకేదో కారణం చెప్పి ఆమెను దూరప్రాంతాలకు పంపాల న్నాడట!'' అన్నాడు .

ఈ వూ టలు విన్న నందిని తాను అనవసి రంగా పిూడరీకుణ్ణి అపార్థం చేసు కున్నం దుకు నొచ్చుకుని, భర్తను అయనకు విలువైన కాను కలివ్వవు ని చెప్పింది.

ఈ విధంగా సమస్యపరిష్కారమైనందుకు పిూఒన్న డు చాలా సింతోషించి, వు రొకసారి భూ స్వావు వేషింలో దినపాలు ణ్ణి కలు పి కుని, ''నీ సిలహా ఫిలించింది. నీ వంటివార్త రాజుకు సలహాదారుగా వుంటే దేశానికెంతో వే లు జర్ర గ్ర తు ంది. రాజు కొలు వులో నాకు తెలిసీనవార్ర న్నార్ర . వారి చేత నీ గ్ర రించి రాజుకు చెప్పించనా?'' అన్నాడ్ర .

దినపాలు డ తల అడ్డంగా ఊపి, ''నాకు రాజధాని నీళ్ళు పడడుఒలేదు. వైద్యుడు నివ్మ పరం వెళ్ళమన్నాడు. కొందామన్నా, ఉందా వు న్నా అక్కడ ఖాళీగా మన్న ఇల్లొక్కటే మాది. అది గ్రావూ ధికారి స్వాధీనంలో మాది. దాన్నా వు న అవ్మ డ్ర , అద్దెకివ్వడు, నీకంత పలుకు బడిమాటే, నివ్మ వరంలో ఇల్లిప్పించు ,'' అన్నాడు .



ఇందుకు సంతోషించిన సుసేనుడు దినపాలుడితో, "రేపు మీరూ నేనూ నిమ్మవరం వెళదాం. కార్యం సానుకూలమౌతుంది," అని వెళ్ళిపోయాడు.

ఆ నిమ్మవరం గ్రామాధికారి అవినీతి పరుడు. ఆయన రెండిళ్ళకూ మధ్యలో ఊరుమ్మడి స్థలమున్నది. దాంట్లోకి గ్రామాధికారి ఇంట్లో వాళ్ళు రోజూ చెత్తను విసురుతారు.

ఇలాంటి పరిస్థితుల్లో దినపాలుడు, మారువేషంలో సుసేనుడు కలిసి నిమ్మవరం వెళ్ళి గ్రామాధికారిని కలిశారు. సుసేనుడు గ్రామాధికారికి దినపాలుణ్ణి పరిచయం చేసి, "ఇతడు రాజుగారికి తెలిసినవాడు. నువ్వితడికి ఖాళీగా ఉన్న నీ ఇల్లు అమ్మాలి. ఇది రాజాజ్ఞ!" అంటూ రాజముద్రికతో ఉన్న ఓ లేఖను అతడికిచ్చాడు.


చేసేది లేక గ్రామాధికారి ఇల్లు అమ్మేందుకు ఒప్పుకున్నాడు. సుసేనుడు వెళ్ళిపోయాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు దినపాలుడు తను కొత్తగా కొన్న ఇంట్లో సకుటుంబంగా ప్రవేశించాడు.

ఒకనాడు దినపాలుడు, గ్రామాధికారితో, తను కొన్న ఇల్లూ, గ్రామాధికారి ఉంటున్న ఇంటి మధ్య పేరుకుపోయిన చెత్తను అతడికి చూపి, "ఇకమీదట చెత్తనక్కడ పారేయొద్దని మీ ఇంట్లోవాళ్ళకు చెప్పు," అన్నాడు.

"అక్కడ మొదట్నించీ చెత్తవుంది. అదేం పూలతోట కాదు," అన్నాడు గ్రామాధికారి నిర్లక్ష్యంగా.

దినపాలుడా స్థలాన్ని శుభ్రం చేయించి పూలమొక్కలు నాటించాడు. ఆ సమస్య అంత సులభంగా తేలిపోవడం గ్రామాధికారికి నచ్చలేదు. ఎవరూ చూడకుండా ఆయన ఆ తోటలోకి పశువుల్ని తోలాడు. వాటిని అదుపు చేయాలని దినపాలుడా స్థలం చుట్టూ కంచె వేయించడమే గాక, కాపలా మనిషిని పెట్టి; వాడికి ఎవరడిగినా పువ్వులు ఉచితంగా ఇవ్వమని చెప్పాడు. దాంతో గ్రామస్థులకు అతడిపై గౌరవాదరాలు పెరిగాయి.

నిమ్మవరంలో గ్రామాధికారి ఆగడాలు రాజు సుసేనుడికి చారుల ద్వారా తెలుస్తూనే ఉన్నాయి. ఆయన ఏం చేయడమా అని ఆలోచిస్తున్నంతలో, రాజకుటుంబానికి అవసరం అయిన నగలూ అవీ చేయించే బహురూపుడనే వ్యాపారికి ఒక చిత్రమైన సమస్య వచ్చింది. ఆయన తల్లికి పరిచారిక



అల్లు న గంగ ఇంట్లో భార్య పొగొట్టుకున్న వు త్యాలహారం దొరికింది. అయ్యి న భార్యకు పిరిచారిక అల్లు న య్ వు న ఇంట్లో, ఆయ్ న తల్లి పొగొట్టుకున్న పిగడాలహారం దొరికింది.

బహ్మి ర్గా షిడి తల్లీ, భార్యా తవు తవు పిరిచారికల్లు అవ్గా య్ కులంట్గా –గంగన్ని శిఁంచి తీరాలని భార్యా, య్ వు నవ్ శిఁంచి తీరాలని తల్లీ పిట్టు బట్టార్ర . ఏం చేయ్గా లో తోచక బహ్మి ర్గా షిత్రు సింగతి రాజు స్గాసు నుడికి చెప్పుకున్నాడు.

ఇది విన్న స్గాసుస్ ధు చిన్నగా నవ్వి, "ఇలాంటి సివ స్యిలు సాపూ న్య గ పిష్ణిలనే కాదు, రాజులనైనా కలతపరచేవే. నీ సమస్యకు సరైన పరిష్కారం చెప్పగలవాడు, నిమ్మవరంలో మణ్ను దినపాలు డనే వ్యక్తి. న్ వ్వా గ్రావూ నికి వెళ్ళు. న్ వ్వా రాజు పింపిగా వచ్చినవాడివనే ధ్రు వపిత్రం ఇస్తున్నాన్ర . నువ్వు చెప్పే సమస్యకు తగిన పరిష్కారం స్గా చించగలిగినవాడే, ఇక వు ంధ్ర గ్రావూ ధి కారిగా మూడబోతాధ్ర . అంతేకాక, అక్కడ వణ్ను ఊర్ర వు్మడిష్టిలాన్ని కూడా గ్రావు ం వే లు కు ఎలా ఉపయోగించాలో కూడా అతడే నిర్ణల్లు స్తాధ్ర ," అన్నాధ్ర .

స్గాసుస్ ధ్ర ఇచ్చిన ధ్రు వపిత్రంతో బహ్మి ర్గా షిత్రు నిమ్మవరం గ్రామం వెళ్ళాడు.

ఆ సివ య్ ంలో అక్కడ, దినపాలు ధ్ర ఊర్ర వు్మడి స్థిలాన్ని ఆక్రవి ంచి పై ల మొక్కలూ, కూరపాదులూ నాటాడనీ, అది పేద్దనేరవు నీ గ్రావూ ధికారి గ్రావు స్థి ల సివ ఁంలో అతణ్ణి విచారిస్తున్నాధ్ర . బహ్మి ర్గా షిత్రు వాళ్ళకు తనెవరైనదీ చెప్పి, రాజుగారి ధ్రు వపిత్రం చూపీ, "రాజాజ్ఞ వే రకు ఊర్ర వు్మడి స్థిలం సివ స్యినేకాధ్ర , ఇక వు ంధ్ర గ్రావూ ధికారి ఎవరన్నది కూడా నిర్ణల్లు ంచబోత్రు న్నాన్ర . గ్రావూ ధికారి అల్లు నవాధ్ర నిజాల్లు తీపి ర్ ధ్గా , వివేకీ, లోకా న్ భవంకలవాడైవూ డాలి," అని, గ్రావూ ధికారికి తన సివ స్యిన్ని వివరించి పిరిష్కారం అడిగాధ్ర .

ఇది వింట్గా నే గ్రావూ ధికారికి కాళ్గా ్ చేతు ల్గా ఆడలేధ్ర . బహ్మి ర్గా షిడి సివ స్యకు పరిష్కారమేమీ చెప్పలేక పోయాడు. అప్పిడ్ర దినపాలు ధ్ర వు ంధ్ర కు వచ్చి, "దీనికి పిరిష్కారం చాలా తేలిక. నీ తల్లి పిరిచారిక గంగకేం శిఁవేయ్గా లో, నీ భార్యన్ని చెప్పమను. నీ భార్య పరిచారిక యమునకేం శిక్షవేయాలో, నీ తల్లిని చెప్పమను. అప్పుడు సివ స్యి వారిదవుత్ర ంది!" అన్నాధ్ర .

బహ్రి రూపిణీ జవాబును వుచ్చుకుని, ''ఇన్నేళ్ళుగా వ్యాపారం చేస్తున్నాను. ఈ వూత్రం నాకు తోచలేదు. నువ్వు గ్రావూధికారిగా మాడతగ్గ వాడివి,'' అంటూ అప్పటి గ్రావూధికారిని తొలగించి దినపాలుణ్ణి కొత్త గ్రావూధికారిగా నియువుంచాడు. ఇక, ఊర్ర వుడిస్థలాన్ని గ్రరించి గ్రావుస్థులంతా వినేట్టు పేద్దగా, ''ఇక నుంచి ఆ స్థలాన్ని అభివద్ధి చేయడానికి నెలనెలా మీకు రాజభరణం అందుతుంది,'' అని చెప్పాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, ''రాజా, తన కెదురైన సవుస్యల పరిష్కారానికి రాజు స్వూనుడు ఎన్నుకున్న వూర్గం విలక్షణంగా కనిపించినా అది ఆయున అసవుర్థతను చాటడం లేదా? కార్యం సాధించినా, అందుకు ఆయున అనుసరించిన పద్ధతి వూత్రం రాజోచితం అనిపించుకోదు. అవినీతిపరుడైన గ్రామాధికారిని తానే స్వయుంగా శిక్షించి; తన సవుస్యకు పరిష్కారం సూచించిన వివేకి అయున దినపాలుడికి గ్రావూధికారి పదవి ఇవ్వవచ్చు గదా? ఊర్రవుడి స్థలం సవుస్య అంత కఠినమైనదేమీ కాదు. దాని పరిష్కారానికి రాజు బహిరూపుణ్ణి ఉపయోగించుకోవడం సవుర్థించదగినదిగా లేదు కదా? ఈ సందేహాలకు సవూధానం తెలిసి కూడా చెప్పకపోయూవో నీ తల పగిలిపోతుంది,'' అన్నాడు.

దానికి విక్రవూర్కుడు, ''దినపాలుడికి, రాజు తను ఎవరైనదీ చెప్పకుండానే తన సవుస్యకు పరిష్కార వూర్గం తెలుసు కోగలిగాడు. రాజకుటుంబ సవుస్యలు అంతఃపురం దాటిపోగూడదన్న రాజవుర్యాదను అతడు పాటించాడు. కొత్త గ్రావూధికారిని నియువుంచే విషయుంలో-ఆ పదవిని సవుర్థుడికే ఇవ్వదలచి, బహ్రిరూపిణిని నివ్మువరం పంపాడు. స్వూనుడి పరిపాలనా పద్ధతి గవ్వస్తు-అతడు స్నేహితులకు పదవులివ్వడు; పదవిలో ఉన్న వారితో స్నేహం చేయుడు. ఎందుకంటే, రాజరికం ఊర్రవుడి స్థలం లాంటిది. స్వూనుడు స్వలాభాపేక్ష లేని పరిపాలనాదక్షుడు,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా వక్షనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయుమై, తిరిగి చెట్టెక్కాడు. - (కల్పితం)

[ఆధారం : ''వసుంధర'' రచన]





మిజోలు-వెదురు నృత్యాలు

మిజో భాషలో - మి అంటే మనిషి; జో అంటే కొండ; రం అంటే దేశం; మిజోరం అంటే కొండ ప్రాంతంలో నివసించేవారి మాతృభూమి అన్నమాట! మిజోరంలో నివసించే మిజో ప్రజలు మంగోలాయిడ్ జాతికి చెందినవారు. దాదాపు 3 0 0 సంవత్సరాలకు పూర్వం బర్మా (మియాన్మార్) నుంచి వచ్చారు. ఈ అరణ్య ప్రాంతాలకు చేరడానికి చాలా సంవత్సరాల వరకు అసాధ్యంగా ఉండేది. మొట్టమొదట క్రిస్టియన మిషనరీలు అక్కడికి చేరుకుని అక్కడి ప్రజలలో క్రైస్తవ మతం వ్యాపింపజేశారు. అందు వల్ల దాదాపు 9 5 శాతంమంది మిజోలు క్రైస్తవులే.



సంవత్సరంలో తొమ్మిది నెలలు ఇక్కడ వర్షం కురుస్తూనే ఉంటుంది. వెదుళ్ళు విస్తారంగా, ఏపుగా పెరగడానికి ఈ వర్షాలు దోహదం చేస్తాయి. ఇక్కడి ప్రజలు వెదురుబుంగలలో బియ్యం దాచుకుంటారు. ఇక్కడి వారు ప్రధానంగా వ్యవసాయం చేస్తారు. అందు వల్ల వాళ్ళు చేసుకునే పండుగలు, పబ్బాలు వ్యవసాయ పనులకు సంబంధించినవిగా ఉంటున్నాయి. పండుగను మిజో భాషలో 'కట' అంటారు. చాపచార్ కట, మిమ కట, పాలకట అనే మూడు పండుగలు ముఖ్యమైనవి.

అన్ని పండుగలలోనూ వెదురు నృత్యం చాలా ప్రధానమైనది. ఈ వెదురు నృత్యాల్లో పాల్గొనాలంటే చాలా చురుగ్గా, జాగ్రత్తగా, ఉండాలి. లేకుంటే నృత్యం చేసేప్పుడు పాదాలకు దెబ్బలు తగలవచ్చు; లేదా తడబడి కింద పడిపోవచ్చు.

అనుభవం నేర్పిన పాఠం

ఒకప్పుడు కొరియా దేశాన్నేలే రాజుకు ఇద్దరు కుమారులు. రెండవ కుమారుణ్ణి, తనకు పిల్లలు లేరని అతడి మేనమామ దత్తు తీసుకున్నాడు. అయితే, ఏడేళ్ళ తరవాత, రాజుగారి పెద్ద కుమారుడు ప్రపంచాన్ని త్యజించి, సన్యాసం స్వీకరించి ఇల్లువిడిచి వెళ్ళిపోయాడు. రెండవ కుమారుణ్ణి దత్తు తీసుకున్న మేనమామకు కొడుకు పుట్టాడు. దాంతో, దత్త కుమారుడి పట్ల ప్రేమ తగ్గడంతో, అతడు సొంత తండ్రి అయిన రాజు వద్దకు తిరిగి వచ్చేశాడు.

దత్తతాబర్త తో తనను ఇంటి నుంచి వేరు



చేయడం; ఆ తరవాత అక్కడ వద్దనుకుని సొంత ఇంటికి పంపడం ఇదంతా రాజుగారి రెండవ కుమారుడికి సుతరామూ నచ్చినట్టు లేదు. అందువల్ల అతడు ఎప్పుడూ విచారంగా కనిపించేవాడు. ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు. చివరకు చదువుసంధ్యల పట్ల కూడా శ్రద్ధాసక్తులు కనబరచేవాడు కాదు.

అతణ్ణి విద్యావంతుణ్ణి చేయడానికి రాజు ఎందరో పండితులను నియమించాడు. అయినా ఒక్కరూ అతనికి అక్షరం ముక్క నేర్పలేకపోయారు. ఇది రాజుకు ఎంతో విచారం కలిగించింది.

దీనినంతా గమనించిన మంత్రి ఒకనాడు రాజుతో, "యువరాజునేదో దుష్టశక్తి ఆవహించినట్టున్నది ప్రభూ," అన్నాడు.

"మరి, దానిని తరిమి గొట్టడం ఎలా?" అని అడిగాడు రాజు.

"ఒక సాధు పుంగవుడు మన పట్టణానికి సమీపంలో ప్రవహించే నదీ తీరంలోని కొండ పాదతలం వద్ద ఉంటున్నాడు. మీరు స్వయంగా వెళ్ళి దర్శిస్తే, యువరాజును ఆవహించిన దుష్టశక్తిని వదలగొట్టే మార్గం ఆయన చూపగలడనుకుంటాను," అన్నాడు మంత్రి.

రాజు గుర్రం మీద ఒంటరిగా సాధువు కుటీరం వద్దకు వెళ్ళి, ఆయనకు శిరసువంచి నమస్కరించి, తను ఎవరైనదీ విన్నవించాడు.

"నాలాంటి పేద ప్రజలకు రాజు ఏదైనా సాయం చేయగలడు గాని, రాజుకు నేనేం చేయగలను?" అని అడిగాడు సాధువు.

''వు హాత్మా! నేనిప్పుడు నిర్భూబదగా, దీనడిగా తమ ముందు మోకరిల్లి వేడుకుంటున్నాను ,'' అంటూ రాజు తన సివు స్యను సాధుమకు వివరించాడు . సాధు మతలపింకించి కళ్ళ వ్మూ సి కున్నాడు . కాస్సపిటికి కళ్ళ తెరిచి, ''సిరే, నీ కువూ రు ణ్ణి విద్యావంతు ణ్ణి చేయుడానికి నేను సాయ్ర పిడగలను . అయి తే, అంతకు ముందు నువ్వు ఒక పనిచెయ్యాలి,'' అన్నాడు.

''ఏవి టి వు హాత్మా, ఆజ్ఞాపించండి,'' అన్నాడు రాజు ఆత తగా.

''పిులి మెలకువతో ఉన్నప్పుడు ను వ్వే స్వయంగా వెళ్ళి, దాని మీసాలు కత్తిరించి తీసి కువచ్చి నాకివ్వాలి,'' అన్నాడు సాధు మా

''పిులి వీ సాలా? వూ నవ వూ త్రు లకు ఇది అసాధ్యం అన్న సింగతి తవు కు తెలియు నిదా, వు హాత్మా'' అన్నాడు రాజు దీనస్వరంతో.

''వూ నవ స్వభావాన్ని వూ ర్చడం కన్నా అసాధ్యమైనదేమీ కాదు,'' అన్న సాధు మహు ందహాసిం చేస్తూ, ''వెళ్ళు నాయనా! వెళ్ళి ప్రయత్నించు. సాధనతో సాధించలేనిది ఏదీ లేదు ,'' అంటూ లేచి వాహ్యాళికి బయు లు దేరాడు . రాజు బరువెక్కిన మనసుతో తీవ్రంగా ఆలోచిస్తూ, రాజభవనానికి తిరిగి వచ్చాడు .

రాజోద్యానంలో పిస్ర లూ , జంతు మాలతో పాటు , బోను లో ఒక పిులిని కూడా పెంచు తున్నారు . పిులి ర ^ణను చూసు భటు ణ్ణి, దాన్ని తాకడానికి వీలవుతు ందా అని అడిగాడు రాజు.

''ప్రభూ, ఆ పులి చాలా దుర్మార్గమైనది. బయు టిను ంచే ఆహారాన్ని బోను లోకి వి సి తాను తప్పి, దాన్ని సివీ పించడానికి ఇంత వరకు సాహిసించలేదు ,'' అన్నాడు భటు డు .

అయి నా సాధు మచెప్పిన వూ టలు రాజు వు నసి లో వు ళ్ళీ వు ళ్ళీ కదలాడ సాగాయి .



తెగు వతో ఆయు న వు ందడు గు వేశాడు . ఆ రోజు సాయు ంకాలం రాజేస్వయు ంగా పిులికి ఆహారం తీసి కుని బోను లోపలికి విసిరి, పక్కనే నిలబడ్డాడు . పిులి కళ్ళురు వు తూ , వూ ంసిం ముక్కలను తిని, తర్వాత రాజు కేసి మెచ్చుకోలు గా చూ సింది. రాజు రెండు వారాల పాటు అలాగే చేస్తూ వచ్చాడు . ఆ తరవాత, వూ ంసాన్ని బోను లోకి విసిరకుండా, చేత్తో పట్టు కుని పిులి కోసిం అలాగే నిలబడ్డాడు . పిులి తొలు త ఆయు న కేసీ అను వూ నంగా చూ సినప్పటికీ, రాజు పిళ్ళెంలో పిట్టు కుని ఉ న్న వూ ంసిం వు క్కలను , బోను లోమన్న చిన్న కన్నం గు ండా తీసి కుని తినసాగింది. రాజు ఇలాగే కొన్ని రోజులు కొనసాగించాడు .

ఒకనాడు తినడం వు గించిన పిులి , రాజు చేతిని నాలు కతో తాకింది. అది తన పిట్ల ఆప్యాయు త కనబరు స్తున్నదని రాజు గ్రహి ంచాడు .

ఒకనాడు రాజు తన చేత్తో పిల్లి తలను నెమ్మదిగా నిమిరాడు. తన పట్ల రాజు కనబరుస్తున్న శ్రద్ధకు పిల్లి సంతోషించినట్టు ఆయన గ్రహించాడు. ఇలా మరో నెలరోజులు గడిచాయి.

ఇలా పిల్లిని ఆప్యాయంగా నిమురుతున్నప్పుడు రాజు, దాంతో ప్రీతిగా మాట్లాడేవాడు. అది ఆయన పట్ల ఎంతో విశ్వాసాన్నీ, ఆప్యాయతనూ కనబరచసాగింది. ఒకనాడు రాజు అలా ఆప్యాయంగా మాట్లాడుతూ, పిల్లి తల నిమురుతూ, చిన్న కత్తెరతో దాని మీసాలలో రెండు కేశాలు కత్తిరించాడు. పిల్లి దాన్నేమాత్రం పట్టించుకోలేదు.

రాజు పరమానందం చెందాడు. పట్టరాని ఉత్సాహంతో గుర్రమెక్కి, సాధువు వద్దకు వెళ్ళి పిల్లి మీసాలను ఆయన చేతిలో ఉంచాడు. సాధువు మందహాసంతో తల పంకించాడు. కాని, ఆయన పిల్లి మీసాలను మండుతున్న మంటలో పడవేయడం చూసి రాజు విస్తుపోయాడు.

''రాజా, నీ కుమారుణ్ణి ఎలా మచ్చిక చేసి పెంచాలో నీకిప్పుడు తెలిసింది కదా? పిల్లి కన్న భయంకరమూ, అపాయకరమైన మానవ కుమారుడు ఉండడు కదా? నీ కుమారుణ్ణి ఏ ఉపాధ్యాయుడికో అప్పగించే ముందు, నువ్వు అతనితో గౌరవంతో మాట్లాడు. కథలు వినిపించు. మొదట పులిని ఎలా మచ్చిక చేసుకున్నావో, నీ కుమారుణ్ణీ అలా మచ్చిక చేసుకో. ఆ తరవాతే అతన్ని గురుముఖ సాయం అర్థించేలా ఉరేపించి ప్రోత్సహించు. పిల్లి మీసాల కోసం అచంచలమైన విశ్వాసంతో, దృఢ నిర్ణయంతో ఎలా ప్రయత్నించావో ఇప్పుడూ అలాగే ప్రయత్నించు. తప్పక విజయం సాధించగలవు'' అంటూ సాధువు మునుపటిలాగే వాహ్యాళికి బయలుదేరాడు.

రాజభవనానికి తిరిగి వచ్చిన రాజు, తన నూతన అనుభవజ్ఞానాన్ని ఆచరణలో పెట్టాడు. రాజు కుమారుడి పట్ల చూపిన గౌరవాదరాల కారణంగా, అతడిలో క్రమంగా మార్పు రాసాగింది. తన మనస్సును అర్థం చేసుకుని, తన మీద అపార ప్రేమను కనబరచే శ్రేయోభిలాషిగా తండ్రిని అతడు గుర్తించాడు. ఎలాంటి విద్యనైనా నేర్చుకోవడానికి సిద్ధమైన వివేక సంపన్నుడైన యువకుడిగా తయారైన తన కుమారుణ్ణి చూసి రాజు మహోత్సాహంతో పొంగిపోయాడు.

''నేను మొదట నేర్చుకోవలసింది నేర్చుకున్నాకే, బిడ్డకు కావలసింది నేర్పగలిగాను,'' అన్నాడు రాజు తనలాగే ఆనందిస్తున్న మంత్రితో ఎంతో ఆనందంగా.

-(ఎం.డి)



పచ్చిమోసం!

హేలాపురి నివాసి మాధవుడు సామాన్య కుటుంబీకుడు. అతడి భార్య నీరజ నలుగురికీ ఆడంబరంగా కనబడాలనే మనస్తత్వం కలది.

సుగంధపురిలో ఉండే నీరజ బంధువుల ఇంట జరగబోయే పెళ్ళికి పిలుపు వచ్చింది, మాధవుడికి. నీరజకు మెడలో బంగారు ఆభరణాలంటూ ఏమీ లేవు.

పక్కింటి రమణి మెడలో పచ్చగా మెరిసిపోతున్న గొలుసును చూసి, నీరజ ముచ్చటపడుతూ ఉంటే – పెళ్ళికి పెట్టుకుని వెళ్ళి, తిరిగి రాగానే ఇవ్వమని రమణి, గొలుసును నీరజకిచ్చింది. నీరజ ఆనందంగా మెడలో గొలుసు వేసుకుని పెళ్ళికి వెళ్ళింది. తిరిగి వచ్చాక వారం రోజులు గడిచినా నీరజ, రమణికి గొలుసు తిరిగివ్వలేదు. రమణి కూడా తొందరపడి, నా గొలుసు ఇవ్వమని ఆమెను అడగలేదు.

పదిరోజుల తర్వాత నీరజ ధుమధుమలాడుతున్న ముఖంతో గొలుసు తీసుకుపోయి విసురుగా రమణి చేతిలో పెడుతూ, ''లోకంలో ఇంత పచ్చి మోసం చేసేవాళ్ళుంటారనుకోలేదు. బంగారం గొలుసని చెప్పి నకిలీ గొలుసు ఇస్తావా పెట్టుకోమని?'' అని చీదరించుకున్నట్టు మాట్లాడింది.

ఐనా, రమణి శాంతంగా, ''అది బంగారు గొలుసని నీకు చెప్పలేదే! నువ్వే మోజు పడి అడిగితే, సరేనని ఇచ్చాను. కానీ, అసలది బంగారు గొలుసు కాదని, నకిలీదని నీకెలా తెలిసింది?'' అని అడిగింది.

దానికి నీరజ కోపంగా, ''కాస్త డబ్బు అవసరమై గొలుసు తాకట్టు పెడదామని షావుకారు దగ్గరకు వెళితే–అతగాడు దాన్ని రాయి మీద గీసి పరీక్షించి, బంగారు పూత పూయబడిన నకిలీదని చెప్పాడు,'' అన్నది.

ఆ జవాబు విని రమణి నిర్ఘాంతపోయింది.

కోసే నాగవెంకట ఆంజనేయులు



చందమామ కబుర్లు



అతి బలవంతుడైన పొడగరి

పంజాబుకు చెందిన మనోజ్ కుమార్ చోప్రా ప్రస్తుతం బెంగుళూరులో నివాసమేర్పరచుకున్నాడు. ముప్పై అయిదేళ్ళ చోప్రా ప్రపంచంలోకెల్లా బలవంతుడని పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ అందుకోసం కృషి చేస్తున్నాడు. అతని ఎత్తు 6 అడుగుల 5 అంగుళాలు కావడం మరొక విశేషం. 2002లో భారత దేశంలోకెల్లా బలవంతుడు అనే బిరుదునూ, 2004లో ఆసియా ఖండంలోనే 'అతి బలవంతుడు' అనే బిరుదునూ పొందాడు. ప్రస్తుతం ప్రపంచ రికార్డు సృష్టించాలనే ప్రయత్నంలో ఉన్నాడు. మరీ లావుగా ఉన్న టెలిఫోన్ డైరెక్టరీని చించడం; లోహంతో తయారైన నంబర్ ప్లేట్లను విరవడం; లోహపు పళ్ళాలు వంచడం; హాట్ వాటర్ బాటిల్‌ను బెలూన్‌లా ఊది పగలగొట్టడం మొదలైన విన్యాసాలను ప్రదర్శిస్తూ ఉంటాడు. సంభ్రమాశ్చర్యాలు కలిగించే ప్రదర్శన అనంతరం లావుపాటి పుస్తకాలను చించకూడదని పిల్లలను హెచ్చరిస్తూ ఉంటాడు. హర్షధ్వానాల మధ్య పిల్లలకు బెలూన్లు పంచి తన ఎదుటే ఊదమంటాడు. ఊదేకొద్దీ బెలూన్లు రకరకాల జంతువుల, పక్షుల, కార్టూన్ పాత్రల రూపాలు పొందడం చూసి పిల్లలు సంబరపడుతూ ఉంటారు.

అత్యధిక జనాభా



గత ఫిబ్రవరిలో విడుదలైన గణాంకాల ప్రకారం ప్రపంచంలో అత్యధిక జనాభాగల పది నగరాలలో మూడు నగరాలు భారతలో ఉన్నాయి. అవి: ముంబై (1.83 కోట్లు); ఢిల్లీ (1.53 కోట్లు); కొలకతా (1.43 కోట్లు) నగరాలు. టోక్యో నగరం 3.53 కోట్ల జనాభాతో ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభాగల నగరాల్లో మొదటి స్థానం ఆక్రమిస్తోంది. మెక్సికో నగరం (1.92 కోట్లు) రెండవ స్థానంలోనూ; న్యూయార్క్ నగరం (1.85 కోట్లు) మూడవస్థానంలోనూ ఉన్నాయి. ఆ తరవాతి స్థానం మన ముంబైనగరానిది. ప్రపంచ జనాభాలో అంటే 650 కోట్లలో సగం మంది నగరాలలో నివసిస్తున్నారని ఈ నివేదిక తెలియజేస్తోంది. 2007 నాటికి ఈ సంఖ్య 500 కోట్లకు చేరుకోవచ్చునని అంచనావేస్తున్నారు.

THE ADVENTURES OF G-man

ఆండ్రోమేనియా

చీకటి ప్రతిబింబాలు భాగం2

జరిగిన కథ: టెర్రోలీన్‌తో తాను పోరాడేందుకు సహాయం కోరేందుకై, ఇతర విశ్వాలలోని జీ-మ్యాన్‌లని వెతుక్కుంటూ పోతున్న మన జీ-మ్యాన్‌కి, ఒక ''దుష్ట'' జీ-మ్యాన్- యాంటీ-జీ ఎదురౌతాడు.

హెహెహె..
దగ్గరే జీ-మ్యాన్,
చాలా దగ్గర్లో ఉన్నావు

ఇంతవరకూ మనల్నెవరూ పరిచయం చెయ్యలేదు. నేను టెర్రోలీన్‌కి కవల సోదరుణ్ణి. ఇక్కడున్న మన నేస్తం యాంటీ-జీ నా సోదరుడు టెర్రోలీన్‌ని హతమార్చినప్పుడు, అతనికి నా ఉనికిని గురించే తెలియదు.

నేను బతికాను

నేను ఎప్పుడూ బతకగలుగుతాను

మొదట టెర్రోలీన్ శరీరంలో.. ఇప్పుడు నాకు స్వేచ్ఛ దొరికింది






ఈ సారి అవాకులూ చవాకులూ పేలకు జి-మ్యాన్



సరే. దీనికి సమాధానమేమిటి?


నాకు దూరంగా ఉండు. ఇది నీ పోరాటం కాదు
ఆ.. చాలా నొప్పిగా ఉంది. నువ్వు ఆ యాంటీ-జి లాగ ఎందుకు కొట్టవు?


ఇది నీకు నాకు మధ్య ఉన్నది యాంటీ-జీ. నిజానికి నాకు నీ తోడు కావాలి.



నువ్వు నాతో ఏకాంతంగా పోరాడాలంటే, నీకు తోడు కావాలి మరి..




నువ్వు మాట్లాడు.
సరే ఇది ఒప్పందం. నీకు పోరాటం కావాలా, అయితే, నువ్వు ఓడిపోతే, నేను చెప్పినట్లు చెయ్యాలి.


నువ్వు గెలిస్తే, .. సరే నువ్వు నన్ను నీ ఇష్టం ఒచ్చినట్లు చెయ్యి



ఆ.. యుద్ధమా?


నోర్ముయ్..

ఒప్పుకున్నా:
నేను ఆజ్ఞాపించినట్లు చేసేందుకు సిద్ధపడు

ఇతను బలహీనుడు, అతనికి కాస్త ట్రెనింగ్ కావాల్సి వస్తుందేమో..











ఇవాళ్టికి ఇది
చాలు యాంటీ-జీ










నేను ప్రయత్నించాలి కదా? ఇక్కడ దుష్టవ్యక్తిని నేనే కదా?
అది సరే ఒప్పుకున్నాను. నువ్వు చెయ్యాల్సింది ఇది..





మ్మ్, మ్మ్.. గొప్పగానే వుంది. కష్టమే కాని పనిచెయ్యొచ్చు. నేను మరోసారి యుద్ధం చేస్తాను ఆ దుష్టుడు టెర్రోలీన్‌తో. అతను ఇక్కడ లేకుండా ఉంటే కాస్త బోరుకొడుతోంది కూడాను. నేను నీ పక్షమే జి-మ్యాన్..
నువ్వు నాకు పెద్ద అవకాశమేమీ ఇవ్వలేదనుకో అయినప్పటికీ, నిన్ను నేను క్షమిస్తున్నాను
థాంక్యూ



మరి ఎప్పుడు ప్రారంభిద్దాం?



ద జి-మ్యాన్ క్విజ్

1) జి-మ్యాన్ ఒక ప్రపంచం నుండి మరొక ప్రపంచానికి ఎందుకు పోతాడు?
ఎ) టెర్రోలీన్‌తో పోరాడేందుకు తన సహాయానికై ఇతర జి-మ్యాన్‌లని కలుసుకునేందుకు
బి) ఆ ప్రదేశాల్లో ప్రయాణించేందుకు
సి) టెర్రోలీన్‌నుండి పారిపోయేందుకు

2) జి-మ్యాన్ వెళ్ళిన మొదటి ప్రపంచంలో ప్రజలు ఎందుకని దుఃఖంగా వున్నారు?
ఎ) టెర్రోలీన్ వాళ్ళని టివి చూడనివ్వడు
బి) టెర్రోలీన్ వాళ్ళని రోజంతా పనిచేయిస్తాడు
సి) వాళ్ళ ప్రపంచపు జి-మ్యాన్ అదృశ్యమైపోయాడు

3) 2వ ప్రపంచంలో జి-మ్యాన్ ఎవరిని కలుసుకుంటాడు?
ఎ) నీటి రాక్షసుడు గ్లగ్గా
బి) యాంటీ-జి
సి) మైండ్ రైడర్ న్యూరాల్

4) 2 వ ప్రపంచంలోని దుష్టుడు (విలన్) జి-మ్యాన్‌ని ఎందుకని అమితంగా గాయపరచలేకపోయాడు?
ఎ) అతనిలో సగం భాగం మరణించేసరికి అతనికి సగం శక్తులు పోయాయి
బి) అతను చాలా రోజులుగా భోజనం చెయ్యనందువలన అతను బలహీనంగా ఉన్నాడు
సి) టెర్రోలిన్ అతన్ని జి-మ్యాన్‌ని హతమర్చనివ్వడంలేదు

5) 2 వ ప్రపంచంలోని దుష్టుడు (విలన్) ఎవరికై పనిచేస్తున్నాడు?
ఎ) టెర్రోలీన్ యొక్క దుష్ట కవల సోదరుడికై
బి) టెర్రోలీన్‌కై
సి) ప్రపంచ ప్రజలకై

జవాబులు: 1- ఎ; 2- సి; 3- బి; 4- ఎ; 5 - ఎ



సూపర్ హీరోలకి శక్తినిచ్చేది.



Visit: www.parleproducts.com

టీ-టవర్‌కి చేరుకుని టెరోలీన్‌తో పోట్లాడేందుకోసం జీ-మేన్‌కి తోడ్పడండి.







POWER SUPPLY



Visit: www.parleproducts.com

నాకు రంగు వెయ్యండి కళకళగా, సరదాగా.

తమిళనాడు జానపద కథ


సత్రం యజమాని పేరాశ

పాండ్యరాజులు పాలించే కాలంలో మధుర సంపదలతో తులతూగే నగరంగా ప్రసిద్ధిగాంచింది. ఆ కాలంలో చిన్నసామి అనే వీధులు ఊడ్చేవాడు ఉండేవాడు. వేకువ జామునే లేచి, రాజు దైవదర్శనానికి వచ్చే మార్గాన్ని శుభ్రంగా చిమ్మడం వాడి పని. రాజు జోడు గుర్రాల బంగారు రథంలో దేవాలయానికి వచ్చేవాడు. ఆయనకు ముందు ఇద్దరు అంగరక్షకులు గుర్రాలపైవచ్చి మార్గాన్ని పరిశీలించేవారు.

ఒకనాడు చిన్నసామి తనను దాటివెళుతూన్న రాజుగారి అంగరక్షకులను పరిశీలనగా చూశాడు. వాళ్ళు ఎర్రటి ఉడుపులు ధరించి, పెట్టు తలపాగాలను పెట్టుకుని ఉన్నారు. ''తను కూడా రాజుగారి అంగరక్షకుడైతే ఎంత బావుణ్ణు,'' అనుకున్నాడు చిన్నసామి.

ఆరోజు పనిని ముగించుకుని చిన్నసామి ఇంటికి చేరాడు. కాళ్ళు చేతులు కడుక్కుని నులక మంచం మీద నడుం వాల్చాడు. అంతలో భార్య తంగమ్మ వాడికి తాగడానికి మజ్జిగ తెచ్చి ఇచ్చింది. ''రాజుగారి అంగరక్షకులు ఎక్కివచ్చే గుర్రాలు చాలా బావున్నాయి. అలాంటి గుర్రం ఒకటి నాకూ ఉంటే బావుంటుంది కదా,'' అన్నాడు చిన్నసామి.

''అంగరక్షకుల గుర్రాలా? అసలు నీకు గుర్రం ఎక్కి స్వారీ చేయడం చేతనవునా?'' అన్నది తంగమ్మ.




''నేను భయం లేకుండా గుర్రం మీద స్వారీ చేయగలను. ఒకరోజు చేసి చూపిస్తాను చూడు,'' అన్నాడు వాడు రోషంగా.

''మనం పూట తినడానికి తిండిలేనివాళ్ళం. గుర్రాల సంగతి మనకెందుకు? ఇంటికప్పు ఎగిరపోయింది. వర్షాకాలం వచ్చేలోగా సరి చేసుకోవాలి. నువ్వు అడవిలోని కొండ మీదికి

వెళ్ళి, కొండదేవుణ్ణి ప్రార్థించి, మన ఇంటికప్పు సరిచేసు కోవడానికి కావలసిన డబ్బు తేవచ్చు కదా? నేను ఇప్పుడు జమీందారు ఇంటికి వెళుతున్నాను. ఈ రోజు జమీందారు మనవడికి పుట్టిన రోజు. అక్కడ బోలెడు పనులున్నాయి. ఎక్కువ డబ్బుతో పాటు మనిద్దరికీ మంచి భోజనం కూడా దొరకవచ్చు,'' అన్నది తంగమ్మ.

''నువ్వు చెప్పావుగా. నేనిప్పుడే కొండకు బయలుదేరుతున్నాను,'' అంటూ అప్పటి కప్పుడే బయలుదేరాడు చిన్నసామి.

''తంగం నా మాట నమ్మడం లేదు గాని, ఏది ఏమైనా సరే ఇవాళ నేను అడవిలోని కొండ మీదికి వెళ్ళి తీరతాను. అక్కడ దేముడు కనిపించనీ, కనిపించక పోనీ,'' అనుకుంటూ వేగంగా




అడుగులు ముందుకు వేస్తూ, చిన్నసామి ఒకసారి వెనక్కు తిరిగి చూశాడు. గోడకు ఆనించిన పోడవాటి చీపురు కట్ట కనిపించడంతో, తెల్లవారేలోగా తాను తిరిగ వచ్చి రాజు వచ్చే లోగా ఆలయ మార్గాన్ని చిమ్మాలన్న విషయం వాడికి గుర్తుకు వచ్చింది.

వేగ వేగంగా నడిచి వెళ్ళి అడవి ప్రాంతంలోని నల్లటి కొండను సమీపించాడు. అతి కష్టం మీద కొండను ఎక్కసాగాడు. కొంత దూరం పైకి వెళ్ళాక ఒక గుహ కనిపించింది. కాళ్ళు నొప్పి పుట్టడంతో, గుహ ఎదుట చతికిలబడ్డాడు. తలకు చుట్టుకున్న తువ్వాలును విప్పి, తలకింద పెట్టుకుని అలసటతో కొంతసేపటికి అలాగే నిద్రపోయాడు.

కలలో ఎవరో, ''చిన్నసామీ! లేలే!'' అని తట్టి లేపినట్టయి, లేచి కూర్చున్నాడు. కళ్ళు నులుముకుంటూ చుట్టుపక్కల కలయచూశాడు. ఎవరూ కనిపించలేదు.

''చిన్నసామీ! నువ్వు కొండదేముణ్ణి చూడడానికే కదా ఇంత దూరం వచ్చావు. నేనే 'మల్లెవాణన' అనే కొండదేముణ్ణి. నీపక్కనే ఒక శంఖం వుంది చూడు. దాన్ని తీసుకో. నీ కేదైనా కావలసి వచ్చినప్పుడు -ఆహారం, డబ్బు, కొత్త ఇంటి కప్పు, గుర్రాలు ఇలా ఏదైనా సరే, దానిని కోరుకుంటూ ఈ శంఖాన్ని ఊదావంటే అది లభిస్తుంది,'' అన్న కంఠస్వరం వినిపించింది.

చిన్నసామి తల తిప్పి చూశాడు. గుహాముఖ ద్వారంలో తళతళా వెండిలా మెరుస్తూ ఒక శంఖం కనిపించింది. వాడు లేచి వెళ్ళి దానిని తీసుకుని, తువ్వాలులో ముడివేసుకుని తలకు చుట్టుకుని ఇంటికేసి తిరుగుముఖం పెట్టాడు. కొండదిగి అడవి ప్రాంతాన్ని దాటే సరికి పొద్దు



గూ క సాగింది. వాడు మరింత వేగంగా నడవసాగాడు. కొంత సేపటికి నాలుగు వైపులా చీకటి కమ్ముకోసాగింది. దూరంగా మిణుకు మిణుకుమంటూ వెలుతురు కనిపించడంతో అక్కడికి వెళ్ళాడు. అదొక సత్రం. రాత్రి అక్కడే గడపాలనుకున్నాడు. సత్రం యజమాని ఒక గదిని చూపి భోజనం తీసుకురావడానికి వెళ్ళాడు. సత్రం యజమానికి డబ్బు చెల్లించాలి కదా? అందువల్ల పది వెండికాసులు కావాలని కోరుకుని చిన్నసామి శంఖాన్ని తీసి మెల్లగా ఊదాడు.

సత్రం యజమాని భోజనం తెచ్చి పెడుతూ, "ఇంతకు ముందు నువ్వేమైనా శంఖం ఊదావా?" అని అడిగాడు యథాలాపంగా.

"అవును, నేనే ఊదాను," అంటూ చిన్నసామి భోజనం పళ్ళెం అందుకున్నాడు. అంతకు ముందే తువ్వాలులో ముడివేసిన శంఖాన్ని చూపిస్తూ - తను కొండదేవుణ్ణి చూడాలని కొండ మీదికి వెళ్ళిన విషయమూ, కొండదేవుడు తనకు మాయ శంఖాన్ని ఇచ్చి ఆశీర్వదించిన సంగతీ పై సిగుచ్చినట్టు వివరిస్తూ భోజనం ముగించాడు.

ఆ విషయం తెలియగానే దురాశాపరుడైన సత్రం యజమాని బుర్ర రకరకాల ఆలోచనలతో వేడెక్కింది. చిన్నసామి గాఢనిద్రలో ఉన్నప్పుడు పిల్లిలా వాడి గదిలోకి జొరబడి, వాడు తువ్వాలులో దాచిన మాయ శంఖాన్ని తీసుకుని, దాని స్థానంలో అదే పరిమాణంలోని మరొక శంఖాన్ని ముడివేసి గుట్టు చప్పుడు కాకుండా వచ్చేశాడు.

తెల్లవారగానే చిన్నసామి బయలుదేరుతూ, సత్రం యజమానికి డబ్బు ఇవ్వబోగా, అతడు తీసుకోకుండా, "నీలాంటి వ్యక్తులను చూడడమే భాగ్యంగా భావిస్తాను. నువ్వు నాకు ముఖ్యమైన అతిథివి. మరెప్పుడైనా ఈ మార్గంలో వెళ్ళాల్సివస్తే, తప్పకవచ్చి నా ఆతిథ్యం స్వీకరించాలి," అంటూ సాగనంపాడు.

చిన్నసామి సత్రం యజమానికి కృతజ్ఞతలు చెప్పుకుని, "ఇంకా నేనెందుకు ఊడ్చే పని చేయాలి. నాకు కావలసినవన్నీ ఈ మాయ శంఖం సమకూరుస్తుంది కదా?" అనుకుంటూ ఇంటికేసి అమితోత్సాహంతో నడవసాగాడు.

భార్య తంగమ్మ భర్తను చూడగానే నవ్వుతూ, "కొండదేముణ్ణి చూశావా?" అంటూ దాహానికి నీళ్ళు తేవడానికి ఇంటి లోపలికి వెళ్ళింది.



''నీ భర్త అంటే ఏవు ను కున్నావు?'' అంటూ భార్య తెచ్చి ఇచ్చిన నీళ్ళు తాగి, తాను త యూ శంఖాన్ని సంపాదించిన విషయూ న్ని గొప్పగా వివరించి, తలపాగా తు వ్వాలు లో వు డిచేసి మూచిన శంఖాన్ని తీసి చూ పాడు .

''ఆహా! ఇది నిజవూ ! శంఖాన్ని వు ందు నేను ఊదు తాను ,'' అంటూ తంగవు ్మ పిట్టరాని సంతోషంతో శంఖాన్ని తీసు కుని, ''వూ యూ శంఖమా! నాకో బంగారు నాణెం కావాలి!'' అని చెప్పి దాన్ని ఊదింది. అయితే, ఎలాంటి శబ్దమూ రాలేదు. బంగారు నాణెమూ రాలేదు.

''నేను ఊదితే పనిచేయు డం లేదు . ను వ్వూ ప్రయు త్నించు ,'' అంటూ శంఖాన్ని భర్త చేతికి చ్చింది. చిన్నసావి దాన్ని గట్టిగా ఊదాడు . అయి నా ఎలాంటి శబ్దవూ రాలేదు . అటూ ఇటూ తిప్పి ఊదడానికి ప్రయు త్నించాడు . కాని ప్రయోజనం లేకపోయింది. ''రాత్రి ఊదితే శబ్దం వచ్చింది. పది వెండి కాసులు కావాలంటే ఇచ్చింది. వాటిని సత్రం యు జవూ ని మిచ్చుకో లేదు . అవి నాదగ్గరే ఉన్నాయి చూ డు ,'' అంటూ వెండి కాసులను తీసి భార్యకు చూ పాడు చిన్నసావి ఆశ్చర్యంతో.

''ను వ్వు ఊదిన శంఖం ఇదేనా అని జాగ్రత్తగా చూ డు . బహు శా సత్రం యు జవూ ని వూ యూ శంఖాన్ని దొంగిలించి, దాని స్థానంలో వేరొక దాన్ని పెట్టాడను కుంటాను ,'' అన్నది తంగవు ్మ అను వూ నంగా.

చిన్నసావి శంఖాన్ని వు రొక్కసారి పరిశీల నగా చూ సి ''అవును , నీ అను వూ నం నిజవే అయి మూటు ంది. గు హ దగ్గర నాకు లభించిన శంఖం వెండిలా తళతళా మెరుస్తూ కనిపించింది. ఇదేమో మాసిపోయివుంది,'' అన్నాడు.

''రాజుగారు వచ్చేలోగా ఇప్పుడు పని లోకి వెళ్ళు. సాయు ంకాలం సత్రానికి వెళ్ళి ఏవీ జరగనట్టు ఒక గది తీసు కో. భోజనం సవు యు ంలో ఇప్పుడు నీ దగ్గర న్న శంఖాన్ని బంగారు నాణాలు ఇచ్చేలా కొండదేవుడు ఆశీర్వదించాడని సత్రం యు జవూ నికి చెప్పు. ఆ తరవాత అతడేం చేస్తాడో చూ డు ,'' అని సలహా ఇచ్చింది భార్య.

చిన్నసావి చీమిడు ను అందు కుని ఆలయు ం వీధిని చి వు ్మడానికి హడావుడిగా వెళ్ళాడు. ఆలయు దర్శనానికి రాజు ఆరోజు కొంత ఆల స్యంగా రావడంతో చిన్నసావి సంతోషించాడు . పని వు గించు కుని సత్రానికి బయు లు దేరాడు .

సత్రం యు జవూ ని వాణ్ణి ఆశ్చర్యంతో చూ శాడు . భోజనం చేస్తూ చిన్నసావి యు థా లాపంగా తన వద్ద ఉన్న శంఖాన్ని గు రించి

ప్రస్తావించి, ''ఈ శంఖాన్ని ఊదితే వెండి కాసులకు బదులు బంగారు నాణేలు రాలే విధంగా కొండదేవుడు ఆశీర్వదించాడు,'' అన్నాడు.

ఆ తరవాత సత్రం యజమాని చూపంతా తన తలపాగా తువ్వాలులో ముడివేసిన శంఖం మీదే ఉండడం చిన్నసామి గ్రహించాడు. భోజనం అయ్యాక, ''బాగా అలిసిపోయాను. వెంటనే పడుకోవాలి!'' అన్నాడు చిన్నసామి ఆవులిస్తూ. వాడు పడుకున్నాడే కాని నిద్రపోలేదు. నిద్రపోతున్నట్టు నటించసాగాడు. సత్రం యజమాని అడుగులో అడుగు వేసుకుంటూ గదిలోకి వచ్చి, చిన్నసామి తువ్వాలులో దాచిన శంఖాన్ని తీసుకుని నిన్న వాడినుంచి దొంగిలించిన శంఖాన్ని అందులో పెట్టి జాగ్రత్తగా ముడివేసి వెళ్ళిపోయాడు.


మాయా శంఖాన్ని భద్రంగా దాచుకుని పడుకున్న చిన్నసామి, తెల్లవారకముందే లేచి, సత్రం యజమానిని నిద్రలేపి డబ్బు ఇవ్వబోయాడు. కాని అతడు పుచ్చుకోలేదు.

చిన్నసామి ఉత్సాహంగా ఇల్లు చేరుకున్నాడు. ఇంటి పైకప్పు, వెండి, బంగారు కాసులు, అంగరక్షకుడి ఉద్యోగం ఇలా మాయా శంఖం అడిగినవన్నీ ఇవ్వడంతో చిన్నసామి, తంగమ్మ దంపతులు సుఖసంతోషాలతో జీవించసాగారు.

అక్కడ సత్రం యజమాని బంగారు కాసులు వస్తాయన్న దురాశతో వెండికాసులు ఇచ్చే శంఖాన్ని చేజేతులా పోగొట్టుకున్నాను కదా అని తన్ను తాను తిట్టుకోసాగాడు. ''ఇకరాడు.... వాడు మాయా శంఖంతో ఇకపై ఈ దరిదాపులకు రాడు,'' అంటూ వాపోసాగాడు.

అయితే చిన్నసామి ఒకనాడు సత్రానికి వెళ్ళాడు. మామూలుగా కాదు; రాజోద్యోగిలా. ఎర్రటి ఉడుపులు ధరించి అందమైన నల్లటి గుర్రమెక్కి వెళ్ళాడు. సత్రం యజమాని వాణ్ణి చూసి రాజుగారి అంగరక్షకుడు అతిథిగా వచ్చాడేమిటా అని ఆశ్చర్యపోయాడు.

''ఇంతవరకు ఎన్ని బంగారు నాణాలు సేకరించావో తెలుసుకుందామని వచ్చాను,'' అన్నాడు



చిన్నసామి గంభీరంగా.

సత్రం యజమాని ఇప్పుడు వాడి కంఠస్వరం గుర్తించి భయంతో వణికిపోతూ చేతులు జోడించి, ''బాబూ, తమరా? నన్ను క్షమించండి,'' అని వేడుకున్నాడు.

చిన్నసామి చిన్నగా నవ్వి, సత్రం యజమానికేసి చెయ్యి ఊపుతూ గుర్రమెక్కి వెళ్ళిపోయాడు.




పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:



గోపాల్ బంధువొకాయన మానసిక వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఆయన్ని చూడ్డానికి ఒకనాడు గోపాల్ అక్కడికి వెళ్ళాడు. ఆయన్ను రిసెప్షన్ గదిలో కూర్చోమన్నారు. గోపాల అక్కడున్న బెంచీ మీద కూర్చున్నాడు. కొంతసేపయింది. ఇంకొక వ్యక్తి వచ్చి అదే బెంచీమీద మరోచివర కూర్చున్నాడు. కొన్ని నిమిషాలు గడిచాయి. గోపాల పక్కనున్న వ్యక్తి కేసీ చూస్తూ, "నువ్వూ కూడా లోపల ఉన్న రోగిని ఎవరినైనా చూడవచ్చావా?" అని అడిగాడు.

"గత నాలుగు నెలలుగా నేనిక్కడే ఉన్నాను.నాకు మతి చలించిందని నా బంధువులు నన్నిక్కడికి తెచ్చారు," అన్నాడా వ్యక్తి. అతన్ని ఓదార్చదామని గోపాల, "అయితే, ఇప్పుడు నువ్వు మామూలుగానే ఉన్నావే," అన్నాడు.

"ఇక్కడి చికిత్స కారణంగా నా స్థితి మరీ దిగజారిందనుకుంటున్నా," అని ఎంతో దిగులుగా చెప్పిన ఆ వ్యక్తి, "అది సరే, నీకు కొయ్యచెప్పులంటే ఇష్టమా? తోలు చెప్పులా?" అని అడిగాడు కాస్త గట్టిగా. "తోలు చెప్పులే," అన్నాడు గోపాల.

"బామాది. ఎలా మాటే ఇష్టం? వేయించినవా? ఉడికించినవా?" అని అడిగాడావ్యక్తి.

కథ తమాషాగా ఉంది కదూ? మీరయితే కథను ఎలా ముగిస్తారు? దీనికి మరింత తమాషా ముగింపిచ్చి రాయండి చూద్దాం.

100-150 మాటలతో కథను ముగించి, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: సెప్టెంబర్ 30, 2005

పేరు ________________________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ______________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

______________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097



నీతివర్తనుడు


బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, బోధిసత్వుడు ఆయన కుమారుడుగా జన్మించాడు. బ్రహ్మదత్తుడు అతడికి శీలముడు అని పేరు పెట్టాడు.

కాలక్రమాన శీలముడు రాజోచితమైన విద్యలూ, ధర్మశాస్త్రాలూ అభ్యసించి పెరిగి పెద్దవాడై కాశీరాజ్యానికి రాజయ్యాడు. ఆయన ప్రజలను కన్న బిడ్డల్లా ఎంతో ప్రేమాదరాలతో పరిపాలించసాగాడు. ముఖ్యంగా నేరస్థుల పట్ల ఎంతో కనికరం కనబరచి వాళ్ళ బతుకులను బాగు చేయడానికి ప్రయత్నించసాగాడు. దారిద్ర్యం వల్లా, అజ్ఞానం చేతా దొంగతనం మొదలైన నేరాలను చేసేవారిని ఆయన కఠినంగా దండించడానికి బదులు, తన సమక్షానికి రప్పించుకుని, అవసరమైతే వాళ్ళకు డబ్బు ఇచ్చి, హితబోధలు చేసి పంపేవాడు. ఇందువల్ల రాజ్యంలో నేరాలు తగ్గడమే కాక, ప్రజలకు తమ రాజుపై అంతులేని భక్తి గౌరవాలు కలిగాయి.

కాశీరాజ్యానికి సమీపంలో ఉన్న కోసల దేశపు మంత్రికి, కాశీరాజు మంచితనం ఆయన బలహీనతగా తోచింది. కాశీరాజ్యాన్ని సులువుగా గెలవవచ్చునని దుర్బుద్ధి పుట్టింది. ఆయన తన రాజుతో, "కాశీరాజైన శీలముడు అతి దుర్బలుడు. అతను బందిపోటు దొంగలనూ, హంతకులనూ సైతం దండించడానికి వెనకాడతాడు. అటువంటి పిరికివాణ్ణి, మనం సునాయాసంగా జయించవచ్చు," అని చెప్పాడు.

ఇది నిజమో కాదో తెలుసుకోడానికై, కోసలరాజు తన సైనికులను కొందరిని పిలిచి, "మీరు సరిహద్దు దాటి కాశీరాజ్యంలో ప్రవేశించి, గ్రామాలను కొల్లగొట్టి రండి," అని ఆజ్ఞాపించాడు.

కోసల సైనికులు, కాశీరాజ్య గ్రామాల మీదికి వచ్చి పడగానే, అక్కడి ప్రజలు కలిసికట్టుగా వాళ్ళను ఎదిరించి పట్టుకుని, తమ రాజైన శీలముడి దగ్గిరకు తీసుకుపోయారు.



లకు దొరికిపొయారు. ఈసారి కూడా శీలమణి బంధితులైన సైనికులను శిక్షించకుండా, కొంత డబ్బు ఇచ్చి పంపేశాడు.

దీనితో కోసల రాజుకు ఎక్కడలేని ధైర్యం కలిగింది. ఆయన తన సైన్యాలతో కాశీరాజ్యం పైన యుద్ధానికి బయలు దేరాడు.

ఈ వార్త గూఢచారుల ద్వారా తెలియగానే మంత్రులూ, సేనాపతులూ శీలమణి దగ్గరకు వచ్చి, "మహారాజా, కోసలరాజుకు మన శక్తి తెలియనట్టుంది. మహాదర్పంగా మనపైకి యుద్ధానికి వస్తున్నాడు. అతణ్ణి ఎదుర్కొనేందుకు, సైనిక సమీకరణకు అనుజ్ఞ ఇవ్వండి," అని కోరారు.

శీలమణి యుద్ధానికి సమ్మతించలేదు. కొంతసేపు ప్రశాంతంగా ఆలోచించి తలపంకిస్తూ, "అనవసర రక్తపాతం వద్దు. వాళ్ళకు కాశీరాజ్యం కావాలనుకుంటే, అలాగే తీసుకోనివ్వండి. వాళ్ళ కోసం కోట తలుపులు తెరిచి ఉంచండి," అన్నాడు.

ఆయన ఒక దూత ద్వారా కోసల రాజుకు, "మీరు శత్రువులుగా రానవసరం లేదు. మిత్రులుగానే రావచ్చు," అని వర్తమానం పంపాడు.

ఈ వర్తమానాన్ని కోసల రాజు, శీలమణి దౌర్బల్యంగా భావించాడు. అమితోత్సాహంతో కాశీరాజ్యం మీదికి బయలు దేరాడు.

సిద్ధాంతాన్నా, రాచమర్యాదలూ ఎరగని కోసల రాజు తన బలగంతో, కాశీరాజు సభామందిరంలో ప్రవేశిస్తూనే, శీలమణినీ, మంత్రులనూ పెడరెక్కలు విరిచి కట్టమని సైనికులను ఆజ్ఞాపించాడు.

"మీరు విదేశీయుల్లాగా మారారు. మా గ్రామాలను కొల్లగొట్టరావడానికి కారణం ఏమిటి?" అని రాజు శీలమణి వాళ్ళను ప్రశ్నించాడు.

"మహారాజా, మాకు తిండికి జరగక, ఇలా చేయవలసి వచ్చింది," అన్నారు కోసల సైనికులు.

"మీకు తిండికే అంత ఇబ్బందిగా ఉంటే, నన్నడగక పోయారా?" అని శీలమణి తన ధనాగారం నుంచి డబ్బు తెప్పించి, వాళ్లకు ఇచ్చి పంపివేశాడు.

శీలమణి ఈ ప్రవర్తన చూసి కాశీరాజుకు కొంత ధైర్యం కలిగింది. అయినా, మరొకసారి పరీక్షించి చూద్దామని అతడు, ఈసారి ఎక్కువ మంది సైనికులను, కాశీరాజ్యపు నగరాల మీదికి దోపిడీకి పంపాడు. వాళ్ళు సరిహద్దు గ్రామాలు దాటుతూ ఉండగా, కాశీరాజ్య ప్రజ

"అతిథులు ఇలా ప్రవర్తించడం ధర్మం కాదు," అన్నాడు శీలమత్రు.

ఆ మాటలకు కోసల రాజు వికటంగా నవ్వాడు. అతడు ఆజ్ఞాపించగానే సైనికులు శీలమత్రూ, ఆయన మంత్రులూ ధరించే లాంఛనాలన్నీ తీసివేశారు.

శీలమత్రూ, ఆయన మంత్రులూ సాయంకాలంలోగా కాశీనగరం విడిచి, అరణ్యమార్గం పట్టి పోసాగారు. కొంత సేపటికి చీకటి పడింది. అందరూ అరణ్యంలోనే చెట్ల కింద పడుకున్నారు. వారికా రాత్రి భోజనం కూడా లేదు.

అర్ధరాత్రివేళ వారికి నిద్రాభంగమైంది. ఏమిటా అలజడి అని లేచి కూర్చుంటూ చూస్తుండగానే చాలామంది దొంగలు కాగడాలు పట్టుకుని అక్కడికి వచ్చారు. వాళ్ళు, రాజు శీలమతితో, "మహారాజా, మేము దొంగలం. తమ దయ వల్ల ఇంతకాలంగా మేము దొంగతనాలు చెయ్యకుండా జరిగిపోయింది. కాని, నేటి నుంచి మా కష్టాలు ఆరంభమవుతున్నవి. అందుచేత మేం ఈ రాత్రి రాజసౌధం ప్రవేశించి, ఈ సొత్తంతా దొంగిలించి తెచ్చాం. ఇదిగో, మీ దుస్తులూ, లాంఛనాలూ, ఖడ్గాలూ! ఇది మీ కోసం తెచ్చిన రాజభోజనం. మీరు ముందుగా రాజోచితమైన దుస్తులు ధరించి, భోజనం చేసి, తరవాత మేం తెచ్చిన ఈ ధనమంతా ఏం చెయ్యమంటారో సెలవియ్యండి," అన్నారు.

శీలమత్రూ, ఆయన మంత్రులూ భోజనాలు చేసి తమ, తమ దుస్తులు ధరించారు. తరవాత శీలమత్రు దొంగలతో, "కొత్తరాజు, మీ సమస్యను ఎట్లా పరిష్కరించేదీ తెలుసు



కోవడం వు ంచిది. అది తెలు సు కోకుండా వు ంధు గానే వీ రిలా దొంగతనాలకు పాల్పడడం వు ంచిది కాదు . ఈ ధనవు ంతా తీసు కు పొ ్ళ రాజుకు ఇచ్చి, ఆయు న వీ బతు కు తెరు వుకు ఏం చేయు వు ంటాడో అడగండి,'' అన్నాడు .

''ఆతిథ్యం ఇచ్చిన వారిని, పిచ్చిదారి దొంగలా దోచిన వాడికి న్యాయు బు ద్ధి మాడదు . వూ కా నవ్మకం ఇసు వు ంత కూడా లేదు . వు హారాజా! వే వూ నీచు డి దగ్గరకు వెళ్లం. వీ రే, వూ కు ఎప్పటికీ వు హారాజులు ,'' అన్నారు దొంగలు .


''ఆ కొత్తరాజు దగ్గరకు మీరు వెళ్ళకపోతే, ఈ ధనం తీసు కుని నేనే ఆయు న దగ్గరకు వెళతాను,'' అన్నాడు శీలవుడు .


ఆయన వెంటనే తన మంత్రులతో సహా బయు లు దేరి, వు ర్నాడు ఉదయూ నికల్లా రాజసభ చేరు కున్నాడు . శీలవుణ్ణి చూ డగానే కోసలరాజు నిర్ఘాంతపొయూ డు .

శీలవుడు జరిగినదంతా చెప్పి, ''మహారాజా, నాకన్నా ప్రజలను వు రింత న్యాయు ంగా పరిపాలించాలనే కదా, మీరు నన్ను వెళ్ళగొట్టి, నా సింహాసనం ఆక్రవు ంచు కున్నారు ? అవూ యు కులైన దొంగలు , ఈ సంగతి గ్ర హించక, తవు పరిపాలనలో జరు గు బాటు ండదని భయ పడి, రాత్రి తవు ఖజానా దోచారు . వారి సివు స్యలను , నా కన్నా వీ రు వు రింత న్యాయు సవు మ్మతంగా పరిష్కరిస్తారని అభయు ం ఇచ్చి, వీ సొత్తు, వీ కు ఒప్పగించ వచ్చాను . ఇంతకన్న, ఈ రాజ్యంలో నాకు వేరే పని లేదు ,'' అన్నాడు .

ఈ వూ టలతో కోసలరాజుకు హ దయు పరివర్తన కలిగింది. ఆయు నసింహాసనం వీ ది ను ంచి లేచి వచ్చి, శీలవుడి కాళ్లపైబడి, ''వు హాత్మా, దొంగలు సిగ్గు తగ్గావు ంచే వీ వు హివూ , సద్వర్తనా గ్రహించలేక, నీచు డైన నా వు ంత్రి సలహా విని, తవు పట్ల తీరని ద్రోహం చేశాను . నన్ను గ్రహించి, వీ రాజ్యం వీ రు ఏలు కోండి, వీ మైత్రి చాలు; వీ రాజ్యం నాకక్కరలేదు ,'' అన్నాడు .

శీలవుడు తిరిగి కాశీ రాజ్యాధిపత్యాన్ని స్వీకరించాడు . ఆయు న కోసలరాజుకు అన్ని వు ర్యాదలూ చేసి, అతణ్ణి అతడి రాజ్యానికి పంపివేశాడు .





విష్ణు కథ

సూతవు హిర్షి దశావతారాల్లో తొవ్మిుదవది అయ్యి న బుద్ధావతారం గురించి చెప్పడానికి ఉపిక్రవిు ంచాథ్రు :

కలియ్యు గం బాగా పేరిగింది.


వూ నవత్వం వృ ంచి క్రూరవు గత్వంలోకి వూ నమాఅందర్లూ దిగజారిపొత్రూ న్న దశ వచ్చింది. వు నిషీ బు ద్ధిని సిక్రవు వూ ర్గాన పేట్టుకొని తన్నుతాను ఉద్ధరించు కోవలసీన అవసిరం ఏర్పడింది.

అంతకువ్వు ంధు య్యు గాల్లోలాగా ఎవడో ధు ష్టి దానమ్మణ్ణి సింహి రించడానికి విష్ణి మా అవతారం ఎత్తి ఆ పిని నిర్వహీంచే తర్థ ణం దాటిపొయ్యి ంది.

వు ను షి లందర్లూ రాాసి లు గా ఒకరి నొకర్తు దోచు కొంట్లూ , హింసీంచు కొంట్లూ , యజ్ఞయాగాదుల పేరుచెప్పి దయకు చోటు లేకుండా జీవహీంసిసే పిరవ్రూ వధిగా, వు ద్య వూ ంసిభు క్కల్కై భోగపిరాయ్ర ణు ల్కై- వూ న మాకు బు ద్ధిజీవి అనే సిత్యాన్ని తెలు సి కోలేని పామరత విశృంఖలంగా చెలరేగిపోయింది. తత్ఫలితంగా వూ నమా బాధల్లూ , యూ తనల్లూ పేరిగాయ్యి .

వు నిషీగా పిుట్టి పిరిపి ర్ణ వూ నమాడిగా, ఎటు వంటి దైవికస్పర్శ అంటని బు ద్ధ వ్రూ ర్తిగా, తోటివూ నమాఅందర్నీ ఉద్ధరించ గల కాలానుగుణ్యమైన ధర్మసంస్థాపనచేయ వలసీన అవసిరం విష్ణి మాకు వచ్చింది.

నేపాళదేశంలోని కపిలవస్తి నగరాన్ని, శాక్యవంశానికి చెందిన శుద్ధోదన మహారాజు పాలిస్తున్నాథ్రు . అతని రాణి వూ యూ దేవి, పి ర్ణివు చంద్రబింబం లాగ ప్రికాశిస్తున్న తెల్లని ఏనుగు, ఆకాశం నుండి దిగి, ఆమెలో



ప్రవేశించినట్లు అద్భుతమైన కల గన్నది. ఒక వు హాపురు షు డు వు హారాణికి ఉదయి ంచ బోతు న్నాడని పండితు లు వు హారాజుకు, ఆ కల ఫలితాన్ని చెప్పారు.

కొన్నాళ్ళకు వూ యూ దేవి పిల్లకీలో పుట్టి నింటికి వెళ్తూ, దారిలో ఒక వనంలో పిల్లవాణ్ణి ప్రసవించింది. ఆ రోజు వైశాఖ పూర్ణిమ.

కువూ రు డు కలిగిన ఆనందం ఎన్నాళ్ళో వు గలకుండా, వూ యూ దేవి కొద్ది దినాలకే చనిపోయి , శు ద్ధోదను డిని దు ఃఖసాగరంలో వు ంచింది.

వూ త విహీనుడైన కుమారుణ్ణి మహారాజు కంటిని రెప్పలాగ కాపాడుకొంటూ, నామ కరణ వు హోత్సవం చేయి ంచాడు . గౌతవు సీద్ధార్థు డు అని పిల్లవానికి నావు కరణం జరి గింది. సీద్ధార్థు డు శు ద్ధోదను డి కన్నులపిండు గగా చంద్రు డి లాగ పేరు గు తు న్నాడు .


తరువాత దైవజ్ఞులు సిద్ధార్థరాకుమారుడి జాతకాన్ని పిరిశీలించారు . ''వు హారాజా! రాకువూ రు డు చక్రవర్తి అవుతాడు . ఈ విశాల ప్రపంచంలోని రాజాధిరాజులు , ప్రజలు అతనికి తలలు వంచి అంజలు లు ఘటి స్తారు....'' అని చెపుతూవుంటే శుద్ధోదనుడి ఆనందానికి వే రలేకపోయి ంది. ''.... కాని .... వు హారాజా! రాకువూ రు డికి సన్యాసి యో గం ఉన్నది!'' అన్నారు జ్యోతిషివేత్తలు .

శు ద్ధోదను డికి గుండెలో రాయిపడ్డది. అంతా అయోమయంగా తోచింది. ''చక్రవర్తి అవుతాడంటూనే, సన్యాసయోగం తప్పదని అంటు న్నారేవు టి?'' అని రెట్టించి అడిగాడు .

పండితు లు రాకువూ రు డి జాతకచక్రం లోని గ్రహ గతు లను సూ క్ష్మ పరిశీలన చేసీ రాజుతో, ''రాజా! రాకువూ రు డు అతి సుకుమారమైన మనస్సు గలవాడై వుంటాడు. వు ఖ్యంగా అతడు నాలు గు ద శ్యాలను చూ డకూడదు . అవి రోగవు , వ ద్ధాప్యవు , వు త్యు వూ సన్యాసివు ! వీటిని చూ సిన వు రు ౕణవే రాకువూ రు డి వు నస్సు విరిగిపోతు ంది కను క, త గిన జాగ్రత్తలు తీసు కోవలసీ ఉన్నది!'' అని చెప్పారు.

సీద్ధార్థు డికి పసితనం ను ంచీ ఎటు వంటి చింత కలగకుండా ఎల్లప్పుడూ ఆహ్లాదక రంగా ఉండేలాగ, ఆటపాటలను , వినోదా లను ఏర్పాటు చేసీ ఎంతో శ్రద్ధగా తీసు కోవల సీన జాగ్రత్తలన్నీ తీసు కున్నాడు శు ద్ధోదను డు .

సీద్ధార్థు డు ఒకనాడు ఉద్యానవనంలో వేదికపై సుఖాసీనుడై ఉండగా, ఒక హంసి గిలగిల తన్నుకుంటూ అతని ఒడిలో పడింది.



రాకుమారుడు దానికి గుచ్చుకొన్న బాణాన్ని జాగ్రత్తగా తొలగించి, ఆకుపసిర పూసి దాని ప్రాణాన్ని కాపాడాడు.

"ఆ హంస నాది, దాన్ని నేను కొట్టాను!" అని బిగ్గరగా అంటూ దేవదత్తుడు వచ్చాడు. దేవదత్తుడు సిద్ధార్థుడికి జ్ఞాతిసోదరుడు.

"ఈ హంస ప్రాణాన్ని నేను కాపాడాను. ఇది నాదే," అన్నాడు సిద్ధార్థుడు.

ఇద్దరూ రాజసభకు వెళ్ళారు. ధర్మశాస్త్ర వేత్తలు, "ప్రాణరక్షకుడైన రాకుమారుడిదే హంస!" అని ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చారు.

ఆ కారణంగా బాల్యంనుంచే దేవదత్తుడికి సిద్ధార్థ రాకుమారుడి మీద అసూయ, స్పర్థ ఏర్పడింది.

శాక్యులు క్షత్రియ అయినా ధోపజీవులు. వేట వారికి అత్యంత ప్రీతి. కాని రాకుమారుడికి వేట అంటే అయిష్టం. విలువిద్య, లక్ష్య సిద్ధి బాగా నేర్చి, అసమాన ప్రతిభ కనబరిచినప్పటికీ జంతువులను చంపడమన్నా, హింసించడమన్నా అతనికి తగనివనిగా ఉండేది.


వేటకు వెళ్ళడు. వినోదాల మీద ఆసక్తి చూపడు. హింసను చూసి తల్లడిల్లి పోతాడు. కుమారుడిలో రక్తానికి బదులు కరుణ ప్రవహిస్తున్నదా అని శుద్ధోదనుడు అనుకుంటూ, సాటి రాకుమారుల్లాగ, యువరాజుల్లాగ సిద్ధార్థుడు తయారవడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నాడు.

రాకుమారుడు నగరంలోకి బయలుదేరినప్పుడెక్కడా దరిదాపుల్లో రోగపీడితులు, ముదివగ్గులు, మతజీవులు, పరివ్రాజక, సన్యాసి, భిక్షువులు కనపడకుండా ఉండు జాగ్రత్తలు తీసుకున్న అనంతరమే, రథసారథి చెన్నుడు రాకుమారుణ్ణి రథం ఎక్కించుకొని నగరంలోకి తీసుకెళ్ళేవాడు.

సిద్ధార్థుడు తరుణ వయస్కుడయ్యాడు. సత్యప్రియత్వము, తార్కికదృష్టి, ఆత్మబద్ధమైన జ్ఞానము అతనిలో పెరిగాయి. అప్పుడే భూమికి దిగివచ్చిన ఏ దేవపురుషుడో అన్నట్లుగా మెరిసేవాడు. కాని వినోద విలాసాల రాజభోగాలపై అతని మనసు పోయేది కాదు.

శుద్ధోదన మహారాజు కుమారుడి ధోరణికి మరింత వ్యాకులపడ్డాడు. వివాహం తప్పకుండా కావలసిన తరుణమూ వచ్చింది. వివాహమైతే మారతాడని, రాజ్యంలోని క్షత్రియ వంశాలకు చెందిన అందమైన కన్యలందర్నీ, రాజమందిరానికి ఆహ్వానించి రప్పించాడు.

రాకుమారుడి చూపులు వారిపైపడడానికి ఏర్పాటు చేయబడిన అంతఃపుర మందిర



రంలో కొందరు తమ న త్యాగానాలను ప్రద ర్శించారు . యువరాజు మనసు దోచు కోడానికి ఒకరిని మించి ఒకరు మయూ్యరాలు ఒలికిస్తూ కన్యామణులు రాకుమారుడి దృష్టి ఎవరి మీద నిలుస్తుందో ఆ భాగ్యానికి తహతహ లాడుతున్నారు . వచ్చిన కన్యలను కానుకలతో సత్కరించడానికి, పళ్ళెరాల నిండా మణి హారాలు , మంచి ముత్యాల కోవలు , స్వర్ణ భూషణాలు నిండుగా అమర్చి ఉన్నారు . సుందరీమణులు ఒక్కొక్కరే ఓరచూపులు చూస్తూ వచ్చి సీద్ధార్థుడు అందించే బహూక తులను అందుకొని వెళ్తున్నారు .

వచ్చిన వారంతా కానుకలు అందుకొని వెళ్ళిపోతున్నారు. సిద్ధార్థుడు ఆసనం నుండి లేచి వెళ్తూండగా ముగ్ధ మనోహర మూర్తి అయిన ఒక జవ్వని స్తంభం చాటున అతనికి కనిపించింది. స్తంభాన్ని అనుకొని తలవంచు కుని నిల్చున్న ఆమెలో సౌందర్యాన్ని మించిన సౌందర్యమేదో సీద్ధార్థుడికి కనిపించింది. ఆ ప్రశాంత వదనంలో నిండైన సౌజన్యం వెల్లి విరుస్తున్నది. ఆమె యశోధర. ఒక సామం తుని కుమార్తె.

ఆమెకు ఇవ్వడానికి, ఏ ఒక్క కానుక కూడా మిగలలేదు. సిద్ధార్థుడు తన మెడనున్న పచ్చల హారాన్ని తీసి ఆమె నెన్నడుము చుట్టూరా చుట్టాడు . అతని కంఠానికి అంటి పెట్టుకున్న హారం ఆమె నడుముకు ఒదు లుగా సిరిపొల్లుంది.

సీద్ధార్థుడికి యశోధరపైఅనురాగం అంకు రించింది, మనసు లగ్నమైంది. ఆ విషయం మహారాజుకు తెలిసింది.

సీద్ధార్థరాగోదయానికి శుద్ధోదన మహారాజు ఆనందభరితుడై సామంతునికి వియ్యమంద బోతున్నట్లు వర్తమానం పంపాడు .

దేవదత్తుడు స్వయంవరం చాటించి పోటీ పరీక్షలు పెట్టాలని పట్టుపట్టాడు . యశోధర తండ్రి, కుమార్తె స్వయంవర పోటీకి అందరికీ ఆహ్వానాలు పంపాడు .

హింసకు తావివ్వని అనేక పోటీ ప్రదర్శ నలు ఏర్పాటు కాబడ్డాయి . అనేక మంది యువకులు వచ్చారు . ఆ పరీక్షలన్నిటిలో రాకుమారుడు సీద్ధార్థుడే మున్నగా నిలిచాడు . సిద్ధార్థుడితో సరిసమానుంగా నెగ్గుతూ వచ్చిన దేవదత్తుడు ప్రతిద్వంద్విగా నిలబడ్డాడు . చివరకు దేవదత్తుడు కూడా ఓడిపోయాడు . సీద్ధార్థుడు విలువిద్యలో, అశ్వారోహణలో, విద్యలన్నిటిలో అపూర్వ సామర్థ్యాన్ని చూపి యశోధర పాణికమలాన్ని గెల్చుకున్నాడు.

సిద్ధార్థ యశోధరల వివాహం వైభవోపేతంగా జరిగింది.

శుద్ధోదనుడికి కొంత మనశ్శాంతి లభించింది. కుమారుడు ఇంటివాడయ్యాడు. "సంసారచక్రంలో స్థిరపడి తప్పక చక్రవర్తి ఔతాడు!" అని అనుకుంటూ మైమరిచాడు.

యశోధర సిద్ధార్థుడికి అన్నివిధాలా తగిన భాగస్వామిని.


భర్తలో అసాధారణమైన మానవత్వమూ విలువలూ ఉన్నాయని ఆమె గ్రహించి, అందుకు అనుకూలంగా మనసులో మనసై మెసలుకొంటున్నది. వారి దాంపత్యం హాయిగా ఆనందప్రదంగా సాగుతున్నది.

సిద్ధార్థుడు వివాహమైన తరువాత అంతఃపురం విడిచి ఎక్కడకూ వెళ్ళడమే మానుకున్నాడు.

కొన్నాళ్ళకు ఆ దంపతులకు రాహులుడు అనే కుమారుడు కలిగాడు. జననీ జనకులకూ, తాత శుద్ధోదన మహారాజుకూ కన్నుల పండుగగా అల్లారుముద్దు మురిపాలతో పెరుగుతున్నాడు.

సిద్ధార్థుడు ఒకనాటి సాయంకాలం రథారూఢుడై చెన్నుణ్ణి నగరంలోకి తోలమన్నాడు. నగరవిహారానికి చెన్నుడు వెనుకాడుతూనే రాకుమారుడి దృఢసంకల్పం తెలిసినవాడవడం వల్ల, కాదనక రథాన్ని తీసుకెళుతున్నాడు.

జరాభారంతో కృంగిపోతూన్న ఒక ముదివగ్గు పడుతూ లేస్తూ ఎదురుగా వస్తున్నాడు. అతని స్థితి దయనీయంగా ఉంది. ఎవ్వరూ ఆ వృద్ధుడిపట్ల చూపవలసిన జాలి చూపి లేవనెత్తటం లేదు. ఎవరి మానాన వారివారి పనుల మీద పోతున్నారు.



కొంత దూరం వెళ్ళగా ఒక రోగపీడితుడు ఎదు రయ్యూ్యడు . అతడు దరిద్రు డని తెలు స్తు న్నది. పేగ్గా వ్యసినపిరు డని అతడు వూ టి వూ టికీ చేసు స్తు రాపానం చెబుతున్నది.

ఆ తర్వాత ఒక శవాన్ని శ్మశానానికి వాహి కులు తీసుకెళ్తూండడం కనిపించింది.

చివరగా, సిర్వసింగ పిరిత్యాగం చేసీ భి టనం చేస్తు న్న ఒక ప్రిశాంత భిప మూఖదు రయ్యూ్యడు .

అంతవరకు కప్పి ఉన్న నిమ్మొ తొలగిన నిప్పులాగ సీద్ధార్థు డి బు ద్ధి ప్రికాశించింది.

అప్పుడే గౌతవ్ము డు బు ద్ధుడు అవడానికి అంకురార్పణ జరిగింది.

రాకువూ రు డు ఆ నాలు గు ద శ్యాల గు రించీ పిట్టిపిట్టి చెన్న్నుడిని అడిగాడు . చెన్నుడికి నిజం చెప్పక తప్పిందికాదు.

సీద్ధార్థు డు రథాన్ని వెనక్కు మరల్చమ న్నాడు. చెన్నుడు రథాన్ని రాజమందిరానికి చేర్చాడు .

ఆ రాత్రి సీద్ధార్థు డికి నిద్రపిట్టలేదు . బయట సన్నని వెన్నెల కాస్తున్నది.


యు శోధర నిద్రపోతు న్నది. రాహు లు డు తల్లి గుండెకు హత్తు కొని నిద్రిస్తు న్నాడు . తల్లీ కొడు కుల వు ఖాల్లో అవ్మూ యు కత్వం ప్రికాశి స్తు న్నది. సీద్ధార్థు డు వారిని విడిచి కొన్ని అడు గులు నడిచి తిరిగి వచ్చాడు. అలాగ రెండు సార్లు జరిగింది.

వ్యూ డోసారి సీద్ధార్థు డు వు నస్సు దిటమా చేసు కొని యు శోధర పాదాల వీ ద ఒక కలు వను ఉంచి, పాదాలను స్పి శించి, నవు స్క రించి వెనుదిరిగి బయ్ లు దేరాడు .

అంతఃపురం నుండి అశ్వశాలకు వెళ్ళాడు. చెన్నుడిని మేల్కొలిపి అశ్వాన్ని సిద్ధం చెయ్య మన్నాడు. రాకుమారుడికి అర్ధరాత్రి చిరువెన్నె లలో గుర్రమెక్కి తిరగాలనిపించింది కాబోలు అనుకున్నాడు, చెన్నుడు. అప్పుడే చిన్న జల్లు పడి నేలంతా తడిసి మెత్తగా ఉంది.

సీద్ధార్థు డు గుర్రాన్నెక్కి కూర్చున్నాడు . చెన్నుడు కళ్లాన్ని పట్టుకొని నడిపిస్తున్నాడు. చు ట్టు పిక్కల అంతా నిశ్శబ్దంగా ఉంది. గుర్రపుడెక్కలసవ్వడి నేల మెత్తగా ఉండడం వల్ల వినిపించలేదు .





వీరయ్య దయ్యం

ఒక ఊళ్ళో వీరయ్య అనే రైతు ఉండేవాడు. అతని భార్యాపేరు మంగమ్మ. కష్టజీవులైన వాళ్ళకు రాజయ్య అనే కొడుకు ఉండేవాడు. రాజయ్య ముమ్మూర్తులా తండ్రి పోలికే.

నాట్ల తరుణంలో ఒకనాడు వీరయ్య ముఖ్యమైనపనులున్నాయని, చీకటితో ఇంటి నుంచి బయలుదేరి పొలానికి వెళ్ళాడు. వెళ్ళిన కొంతసేపటికి నలుగురు మనుషులు వీరయ్య శవాన్ని ఇంటికి చేర్చారు. చీకట్లో అతన్ని పాము కరిచింది.

ఇంటి దగ్గర ఏడ్చి, ఏడ్చి, ఏడ్చి, సొమ్మసిల్లి పడిపోయిన మంగమ్మకు మగతనిద్రలో ఒక కల వచ్చింది. తన భర్త దయ్యమై, వికృతంగా నవ్వుతూ, గుడ్లగూబలా అరుస్తూ, శ్మశానం దగ్గర ఉన్న మర్రిచెట్టు మీదికి ఎగిరిపోయినట్టు ఆమె కలగని, కెవ్వున అరిచి, లేచి కూర్చున్నది.

ఆమెను కనిపెట్టుకుని ఉన్న ఇరుగుపొరుగు అమ్మలక్కలు, "ఏమైంది, మంగమ్మా? పీడ కలగానీ వచ్చిందా?" అని అడిగారు.

"నా మొగుడు దయ్యం అయ్యాడు!" అంటూ మంగమ్మ తనకు వచ్చిన కల వివరంగా వాళ్ళకు చెప్పింది.

వీరయ్య పోయిన మూడో రోజున, శ్మశానం దగ్గర మర్రిచెట్టు కింద మూర్ఛపోయి పడి ఉన్న ఒక వ్యాపారిని ఊరి వాళ్ళు తీసుకు వచ్చి, ఉపచారాలు చేసి, తెలివి తెప్పించారు. వ్యాపారి మొదట పిచ్చిచూపులు చూసి, తరవాత తేరుకుని, క్రితం రాత్రి తనకు జరిగినది చెప్పాడు.

ఆ వ్యాపారిది సమీపంలో ఉన్న మరొక గ్రామం. అతను తన దుకాణానికి కావలిసిన సరుకులన్నీ ఎప్పుడూ ఈ ఊరినుంచే పట్టుకు పోయేవాడు. ఆ ప్రకారమే అతను మూడో ఝామున లేచి, ఈ ఊరికి సరుకుల కోసం బయలుదేరాడు. దారి అతనికి అలవాటైనదే. తను శ్మశానం దగ్గరికి వచ్చేసరికి నక్కలూ,



గుడ్లగూబల్లా అరవటం వినిపించి భయం పుట్టింది. మర్రి ఆకులు గలగలమన్నాయి. లాల్చీవేసుకుని ఎవరో ఊగుతున్నట్టు అతనికి లీలగా కనిపించింది. అసలే ఆ వ్యాపారికి దయ్యాల భయం! దానికి తగ్గట్టుగా ఆ దయ్యం, "ఒరే వ్యాపారీ నీ దగ్గర ఉన్న డబ్బు ఇలా ఇచ్చిపో! నా పెళ్ళాం బిడ్డలకు జరుగుబాటు కావద్దా? నేనెవరో తెలుసా? వీరయ్యను! ఇవ్వకపోతే చంపుస్తా," అన్నది.

వెంటనే వ్యాపారికి స్పృహతప్పింది.

వ్యాపారి మాటలలో నమ్మకం కుదిరి ఊరివాళ్ళు, వ్యాపారి పోగొట్టుకున్న డబ్బు కోసం మంగమ్మ ఇల్లంతా గాలించారు. కాని వాళ్ళకు అక్కడ చిల్లిగవ్వ కూడా దొరకలేదు.

మంగమ్మ వెక్కి, వెక్కి ఏడ్చింది. అకాల మరణం పాలైన గంగిగోవులాంటి తన భర్త దయ్యం కావటమే గాక, బాటసారులను బాధించి దోచుకోవటం ఆమెకు చాలా బాధ కలిగించింది.

మంగమ్మ పట్ల ఊళ్ళోవాళ్ళ ప్రవర్తన కూడా మారిపోయింది. వాళ్ళు ఆమెను పలకరించటం మానేశారు. ఆమె కనబడితే మొహం తిప్పుకోసాగారు.

మర్నాడు అర్ధరాత్రి పొద్దుపోయి పొరుగూరు నుంచి వస్తున్న ఆడమనిషి నగలు దయ్యం దోచేసి, "ఈ నగలు నా పెళ్ళాం పెట్టుకుంటే మరింత అందంగా ఉంటుంది!" అన్నది.

మర్నాడు ఊరి వాళ్ళంతా ఏకమై వచ్చి, మంగమ్మ ఇంటిని సోదాచేసి, ఏమీ దొరక్కపోయినా, "నీ మొగుడు ఈ ఊరికి పెద్దపీడ అయి కూర్చున్నాడు. వాణ్ణి మర్యాదగా ఊరు వదిలి వెళ్ళమను. లేకపోతే నీ మర్యాద దక్కదు!" అని గట్టిగా బెదిరించి వెళ్ళిపోయారు.

మంగమ్మకు ఏమీ పాలుపోలేదు. తనకూ, చచ్చిపోయిన తన భర్తకూ ఇంకాసంబంధం ఉన్నదనే ఊరివాళ్ళు అనుకుంటున్నారు!

వరసగా మరి ముగ్గురికి దయ్యం కనిపించింది. చీకటి పడితే ఎవరూ శ్మశానం చాయలకు పోవటం లేదు, అటు నుంచి రావటమూ లేదు.

ఊళ్ళోవాళ్ళు మాత్రం తమలో తాము దీర్ఘంగా చర్చించుకుని, మంగమ్మతో, "నువ్వు, నీ కొడుకూ ఈ ఊరు విడిచిపోతే గాని మాకు వీరయ్య దయ్యం బెడద వదలదు. రేపిలోపల మీరు వెళ్ళిపోకపోతే, మేమే

వు వ్కుల్ని సాగనంపిగలం!'' అని హెచ్చరిక చేశారు.

ఇల్లూ, వాకిలీ వదిలేసి ఎక్కడికి వెళ్ళేట్టు? మంగమ్మ తన భర్తతోనే మంచిగా వెళ్ళి పొమ్మని చెప్పటానికి గుండె రాయిచేసుకుని, చీకటి పడ్డాక శ్మశానం కేసి వెళ్ళింది. ఆమెకు నక్కల కూతలు వినిపిస్తున్నాయి. ఆమె మర్రి చెట్టు ప్రాంతానికి రాగానే, చెట్టు కొమ్మల్లో నుంచి, ''ఆగవే, ఆగు! నా పెళ్ళాం బిడ్డలకు జరుగు బాటు కావద్దా? నీ దగ్గర ఉన్నదంతా అక్కడ పెట్టు! నే నెవరనుకున్నావు? వీరయ్యని!'' అన్నమాటలు వినిపించాయి.

మంగమ్మ నిర్ఘాంతపోయింది. ఆ గొంతు వీరయ్యది కాదు. ఆమె వెనక్కు తిరిగి ఊరివైపు వచ్చేసింది.


ఆమె ఇల్లు చేరి, జరిగినదంతా రాజయ్యకు చెప్పి, ''ఎవడో వెధవ నాన్న పేరు పాడు చేస్తున్నాడు. వాణ్ణి నలుగురికీ పట్టివ్వాలి,'' అన్నది.

అందుకు రాజయ్య ఉపాయం ఒకటి ఆలోచించి, దాన్ని తల్లికి చెప్పాడు. అందుకు మంగమ్మ సమ్మతించింది.

మర్నాడు మంగమ్మ ఊరివాళ్ళతో, ''రేపో ఊరు విడిచి పోతున్నాం,'' అని చెప్పేసింది.

ఆ రాత్రి తల్లీ కొడుకులిద్దరూ భోజనం చేశారు. జుట్టుకు తెల్లరంగు పూసుకుంటే రాజయ్య అచ్చగా వీరయ్య లాగే ఉన్నాడు. ఇద్దరూ శ్మశానం చేరారు. రాజయ్య తెల్ల ధోవతీ, తెల్లలాల్చీ తొడుక్కుని మర్రిచెట్టు తొర్రలో దాక్కున్నాడు. మంగమ్మ సమీపం లోనే ఒక పొద వెనక నక్కింది.

కొంచెంసేపటికి ఊరివైపు నుంచి ఒక మనిషీ తెల్లపంచే, తెల్లలాల్చీ ధరించి వచ్చి, మర్రిచెట్టు ఎక్కి కొమ్మల మధ్య కూర్చు



న్నాడు. తరవాత వాడు గుడ్లగూబలా కూసినట్టు కూశాడు.

రాజయ్య ఎప్పుడు బయటికి వస్తాడా అని మంగమ్మ తొర్రకేసి చూస్తున్నది. ఇంతలో అతను రానే వచ్చాడు. వచ్చి, చెట్టు మీద ఉన్న మనిషితో, "దొంగ వెధవా! నా పేరు పాడు చేస్తావా? చూడు, నిన్నేం చేస్తానో! నేనెవరనుకున్నావూ? వీరయ్యని!" అన్నాడు.

ఆ మాటలకు చెట్టు మీది మనిషి కింద పడ్డాడు. వాడు భయంతో వణికి పోతూ, "తప్పైపోయింది! క్షమించు, వీరయ్యా!" అని బతిమాలుకున్నాడు.

"నిన్నేమీ చెయ్యను. ఇన్నాళ్లూ దోచిన డబ్బు ఎక్కడ దాచావో చూపించు!" అని వీరయ్య అనేసరికి ఆ మనిషి గజగజలాడుతూ చెట్టు మొదట్లో తవ్వసాగాడు.

ఈలోపల మంగమ్మ ఊళ్ళోకి వెళ్ళి, "నా మొగుడి పేరు పాడుచేస్తున్న దొంగవెధవని చూద్దురు గాని రండి!" అని నలుగురినీ వెంట బెట్టుకుని శ్మశానానికి వచ్చింది. నకిలీ దయ్యం మనిషీ, దీపాలతో వచ్చే మనుషులను చూసి బిత్తరపోయాడు. వాడు తాను దాచిన దొంగ సొమ్మంతా అప్పటికే ఒక్కొక్కటిగా పైకి తీశాడు.

"దొంగవెధవా! ఇదా నువ్వు చేసే పని?" అంటూ ఊరివాళ్ళు వాడి మీద పడి చితకతన్నారు.

అప్పుడు చెట్టు తొర్రలోనుంచి రాజయ్య తొంగి చూసి, "ఏమిటీ గొడవ? ఏం జరిగింది? నాకు కాస్త కునుకు పట్టిందిలే!" అన్నాడు.

మంగమ్మ నిర్ఘాంత పోయింది. ఈ నాటకం ఆడినది రాజయ్య కాకపోతే మరెవరు? ఆమె తనకు తెలిసినదంతా చెప్పిన మీదట, వీరయ్య దయ్యమే నకిలీ దయ్యాన్ని పట్టి ఇచ్చినట్టు ఊళ్ళోవాళ్ళకు అర్థమయింది. పోయిన సొత్తంతా తిరిగి దొరికింది కూడానూ.

ఊళ్ళోవాళ్ళు మంగమ్మకు క్షమాపణ చెప్పుకుని, ఊళ్ళోనే ఉండమని బతిమాలారు. దయ్యంలాగా నటించినవాడు మాత్రం ఎవరూ చెప్పకుండానే, తెల్లవారే లోపల ఊరు విడిచి వెళ్ళిపోయాడు.

అటు తరవాత వీరయ్య దయ్యాన్ని చూసిన వాళ్ళు లేరు.



27


ఆర్య

శాంతిపురిలోని శిథిల కోశాగారం నుంచి కొల్లగొట్టబడిన నిధినిక్షేపాలు అమృతపురిలోని తిరుగుబాటుదారుల వశంలో ఉంటుందని ఊహించిన వీరసింహుడు వారి మీదికి మెరుపు దాడికి బయలుదేరాడు. వసంతుడికి ఈ సంగతి తెలియడంతో అనుచరులతో ఎదురుదాడికి సన్నద్ధుడయ్యాడు. జయానందముని ఆశీర్వాదం పొందిన ఆర్య వసంతుణ్ణి కలుసుకున్నాడు.


అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

చిత్రాలు:
గాంధి అయ్య










ఆర్యా! నువ్వు వీరిని నడిపించడం నాకెంతో సంతోషంగా వుంది!
ఆక్రమణదారుణ్ణి వెంటనే తరుమగొట్టాలి.


వెళ్ళిరండి! విజయం మీదే!


సమీపంలోనే కొండ కనుమ ఉంది. మన నిర్దిష్ట స్థానాలను చేరుకుందాం.


సైనికులు కనుమను సమీపిస్తున్నారు!
మీరు వెళ్ళండి. ముఖద్వారాన్ని నేను చూసుకుంటాను.


వసంతుడి ఆదేశాలకోసం అనుచరులు నిలబడ్డారు.
వీరసింహుణ్ణీ, సేనాధిపతినీ ముందుకు రానివ్వండి. సైనికులను మాత్రం చుట్టుముట్టి బాణాలతో కొట్టండి.


వీరసింహుడూ, సేనాధిపతీ లేకపోవడం నాకు కనిపిస్తున్నది.


సైనికుల నుంచి తాను వేరుపడ్డ విషయం, సేనాధిపతి గమనించలేదు.


HUGH!
చచ్చాను! నన్ను కాపాడండి!
చివరగా వస్తున్న సైనికుల మీదికి బాణాలు రావడంతో, అవి తగిలి ఒక్కొక్కరుగా నేలకు ఒరగసాగారు.
అయ్యో బాణం! ఎక్కడి నుంచి వచ్చింది?


మరికొందరు సైనికులు నేలకొరిగారు. ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.
అయ్యో! అమ్మా!


ఒక దళపతి వీరసింహుణ్ణి సమీపించి...
ప్రభూ! మన సైనికులపై దాడి జరుగుతున్నది!
దాడి జరుగుతున్నదా? ఎవరది?
కొండ మీదికి వెళితే సమతల ప్రదేశాన్ని చేరుకుంటాం. అక్కడి నుంచి శత్రువుల మీదికి దాడిచేయవచ్చు.


అమరసేనా! ఎవరు వాళ్ళు? ఈ సమయంలో మనమిక్కడ ఉన్న సంగతి వాళ్ళకెలా తెలుసు?
స్థానిక గిరిజనులై ఉంటారు ప్రభూ! మన సైనికులు వారిని హతమార్చగలరు.


అంతలో మరొక దళపతి వచ్చాడు.
ప్రభూ! మన సైన్యాన్ని శత్రుసైనికులు చుట్టుముట్టారు. అన్ని వైపుల నుంచీ బాణాలు దూసుకువస్తున్నాయి.


అమరసేనుణ్ణి రాసుకుంటూ ఒక బాణం దూసుకువెళ్ళింది.
బాణం! బాణాలు వేస్తున్నది ఎవరు?


వీరసింహుడు, అమరసేనుడి కోసం ఆగలేకపోయాడు.
శత్రు సైనికులా? ఎవరా శత్రువులు?


అమరసేనుడు గుర్రాన్ని అదిలించాడు.
నువ్వు వెళ్ళి, సైనికులను మా వెనక నడిపించు!


మరుక్షణమే ఒక బాణం వచ్చి అమరసేనుడికి గుచ్చుకుంది.
అయ్యో! ఆ ...
ప్రభూ... ప్రభూ


ప్రభూ! సేనాధిపతి మరణించాడు.
దళనాయకుడి అరుపు విని వీరసింహుడు ఆగి, గుర్రంపై నుంచి కిందికి ఉరికాడు.


నువ్వు తిరిగివెళ్ళి, సైనికులందరినీ కూడగట్టుకుని నా వెంటరా!
ప్రభూ!
తెల్లవారే సరికి మనం అమృతపురిని చేరుకోవాలి!


వీరసింహుడు, గుర్రంపైకి పోబోతూండగా, ఆర్య, వసంతుడు అక్కడికి వచ్చారు.
అంటే, నువ్వు అమృతపురి మీదికి దాడి చేయనున్నావు కదా! ఎందుకని?


ఆగు!
-(ఇంకావుంది)

చిత్తోడ్ జయస్తంభం



భారతదేశ చరిత్రలో చిత్తోడ్‌ఘర్ అతి వు ఖ్యమైన ప్రాచీన నగరం. క్రీస్తుశకం 728లో ప్రసిద్ధ రాజపుత్ర వీరుడైన బప్పారావల్ ఈ నగరాన్ని స్థాపించాడు. రాజపుత్ర శౌర్య పరాక్రవూ లకూ, వికాసానికీ, సంస్కృతికీ ఇది దీర్ఘ కాలం నిలయంగా వెలసింది. మొగలులను రాజపుత్రు లు ప్రతిఘటించటానికి ఇదే కేంద్రంగా ఉండేది. కాని కాలక్రవూ న ఇది వు గలు లచేత విధ్వంసిం చేయ బడింది.

రాజా భీవు సింగ్, జగదేకసు ందరిగా ప్రసిద్ధి గన్న ఆయ న భార్య పద్మిని ఇక్కడి వారే. తన కీర్తనలను దేశవు ంతటా వ్యాపింపి జేసి వాటి ద్వారా అవు రత్వం సంపాదించిన వీ రాబాయి కట్టించిన కృష్ణాలయమూ, ఆమె భర్త అయిన కుంభరాణా కట్టించిన వు రొక ఆ లయ వూ ఇక్కడ ఉన్నాయి.

ఇక్కడి కట్టడాలలో చెప్పుకోదగినది జయ స్తంభం. వూ ల్వా సు ల్తానయి న వు హవు ్మద్ ఖిల్జీ చిత్తోడ్‌పైకి యుద్ధానికి వచ్చి యుద్ధంలో దెబ్బతిని తిరిగి వెళ్ళాడు. 1440లో ఈ విజయానికి చిహ్నంగా కుంభరాణా అద్భుతమైన ఈ జయస్తంభాన్ని నిర్మింపజేశాడు. దీని ఎత్తు 122 అదు గు లు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

మేధాలహరి అంటే...?



ఆకస్మాత్తుగా ఏదైనా అద్భుతమైన ఆలోచన స్ఫురించినప్పుడు దాన్ని 'బ్రెయిన్ వేవ్' అంటే మేధాలహరి అని అంటూ ఉంటాం. అయినా, మనిషి తెలివితేటలకూ, ఈ మేధాలహరికీ పెద్ద సంబంధం లేదు. నిజానికి మేధాలహరి అనేది మెదడు నుంచి నిరంతరాయంగా వెలువడే విద్యుత్తరంగాలు. ఇవి కేవలం చక్కటి ఆలోచనలు తోచినప్పుడు మాత్రమే వెలువడతాయని చెప్పలేము.

మేధాలహరిని అంటే మెదడు నుంచి వెలువడే ఈ విద్యుత్తరంగాలను ఇ ఇ జి సాయంతో కొలవడానికి వీలవుతుంది. వాటి ప్రకంపనల స్థాయిని బట్టి అవి రెండు నుంచి నాలుగు విధాల మిశ్రితంగా నమోదు అవుతాయి. మెలకువతో విశ్రాంతిగా ఉన్నప్పుడు మెదడు నుంచి 'ఆల్ఫా' తరంగాలు వెలువడుతాయి. చురుగ్గా పని చేస్తున్నప్పుడు 'బీటా' తరంగాలు వెలువడుతాయి. 'తీటా' తరంగాలు పసి పిల్లలలో మాత్రమే కనిపిస్తాయి. అవి పెద్దలలో కనిపించినప్పుడు అసాధారణ స్థితిని సూచిస్తాయి.

మన పరిసరాలు :

బొప్పాయి

అరటిలాగా బొప్పాయి కూడా కాయగా ఉన్నప్పుడు కూరగాయగానూ, మాగాక పండుగానూ ఉపయోగపడుతుంది.

బొప్పాయి అన్ని ఉష్ణమండల దేశాల్లోనూ పండుతుంది. మన దేశంలో విస్తారంగా కనిపిస్తుంది.

బొప్పాయి లోని పాలవంటి తెల్లటి పదార్థంలో ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. దీన్ని 'పపైన్' అంటారు. మొక్కను నరికినప్పుడు, ఈ పాలవంటి ద్రవం కారుతుంది. బొప్పాయి పిళ్ళల్లోనూ ఈ ద్రవం దిక్కబడి ఉంటుంది.

బొప్పాయిలో పపైన్‌తో పాటు ఎ విటమిన్ కూడా లభిస్తుంది. అందువల్ల ఇది ఎదిగే పిల్లలకు చక్కటి ఆహారంగా ఉపయోగపడుతుంది. పండు బాగా మాగే కొద్దీ సి విటమిన్ కూడా ఎక్కువవుతుంది.

రోజూ బొప్పాయి పండు ముక్కలు రెండు మూడు తినడంవల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఉదర సంబంధమైన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. మలబద్ధం, విరోచనాలను అరికడుతుంది. ఆకలిని పెంచుతుంది.

రోజూ ఉదయం ఆహారానికి అరగంట ముందు బొప్పాయి పండు తింటే రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతారు.



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

నీడకోసం



ఎడారి ఎండలను తట్టుకోవడానికి మనుషులైతే ఎయిర్ కండిషన్డ్ గదుల్లోకి వెళ్ళవచ్చు. మరి ఆ ప్రాంతాలలో నివసించే పక్షులూ, జంతువులూ ఏం చేస్తాయి పాపం! చుట్టుపక్కలనున్న బొరియలలోనే తలదాచుకోవాలి మరి. ఈజిప్షియన లార్క్ అనే భరత పి˚ ఈ పనే చేస్తోంది.

ఈ పక్షి తన తెలివితేటలతో సురక్షితమైన నీడలో తలదాచుకుంటూ సమస్యను ఇట్టే పరిష్కరించుకుంటోంది. పగటిపూట ఇది ఈజిప్షియన లిజార్డ్ అనే బల్లుల బొరియలో దాక్కుంటోంది. ఈ బల్లులు శాకాహారులు గనక, తన జోలికి రావన్న నమ్మకంతో తన ప్రాణాలకు ఎలాంటి హాని కలగదన్న ధీమాతో నిశ్చింతగా విశ్రాంతి తీసుకుంటుంది.

ఒక బొరియలో మూడు పక్షులు ఉండడానికి చోటు ఉన్నప్పటికీ, మొదట ఒక పక్షి లోపలికి వెళ్ళిందంటే రెండో పక్షిని లోపలికి రానీయకుండా జాగ్రత్త పడడం ఇక్కడ గమనించతగ్గ మరో ఆసక్తికరమైన విశేషం!

మన దేశం క్విజ్

దక్షిణాది రాష్ట్రాలు



1. కూచిపూడి నాట్యానికి మూలాలు ఒక దక్షిణాది రాష్ట్రంలో కనిపిస్తాయి. అది ఏది?

2. దక్కను పీఠభూమిలోని అతి పొడవైన నది ఏది?



3. ప్రాచీనమైన ఒక ప్రదర్శన కళారూపం నుంచి కథకళి రూపుదిద్దుకున్నది. ఆ కళారూపం ఏది?



4. 2002 జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న సుప్రసిద్ధ దక్షిణ భారత రచయిత ఎవరు?

5. దక్షిణ భారత దేశంలోని ఒక స్టేడియంను 'పొగాకు వాడకూడని ప్రాంతం'గా ప్రకటించారు. అది ఎక్కడ ఉన్నది?

6. ఒక సుప్రసిద్ధ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ అధ్యక్షుడిగా ఉన్న దక్షిణ భారత దేశానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల కీర్తిశేషుడయ్యారు. ఆయన ఎవరు?

(సమాధానాలు 70వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క పూ టలోగాని, చిన్నవాక్యంలోగానివ్యాఖ్యలు రాయ్య గలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.


NARAYANAMURTHY TATA


NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలను కాంపిటీషిన పొట్టికార్డు పైన రా సి ఈ నెల 25వ తేదీలోగా
వూ కు అందేలా పింపాలి. పాటీ ఫలితాలు నవంబర్ 2005 సంచికలో ప్రచు రిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహు వూ నం.
ఫొటో వ్యాఖ్యల పాటీ: చందవూ వు, 82, డిఫేన్సఆఫెసిర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయు - 600097.

అభినందనలు

జూలై నెల పోటీ ఫలితాలు

ఎమ్. రవిచంద్ర,
ఇంటర్ రెండవ సంవత్సరం,
జవహర్ నవోదయ విద్యాలయ,
రాజరాంపేట, కడప జిల్లా (ఆం.ప్ర)





మొదటి ఫొటో : చేయిచేయీ కలిపి సాగితే ....
రెండవ ఫోటో : చెట్టూ చేమకు నీటిసాగు!

ఇండియా క్విజ్ సమాధానాలు :

1. ఆంధ్రప్రదేశ్.
2. గోదావరి.
3. రావు నాట్యం,
4. తమి ళ రచయి త జయ కాంతన.
5. కొచ్చిలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇంటర్నేషినల్‌స్టేడియం.
6. రామకృష్ణ మిషన్‌కు చెందిన స్వామి రంగనాధానంద.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

చమురు కథ

చవు రు శు ద్ధీకరణ సంస్థలో ఇంజినీర్ గా పనిచేస్తున్న శ్రీ దాస్, వీణ తరగతిలో 'పెట్రోలియం ఉపయోగాలు- చరిత్ర' అనే అంశం వీు ద ఉపిన్యసిస్తున్నాదు: ''ఆధు నిక జీవితం చాలావరకు పేట్రోలియు ం వీు ద, దాని వు ంచి లభించే ఇతర పిదార్థాల వీు ద ఆధారపిడి ఉంది. కొన్ని ఉదాహిరణలు చూద్దాం. టూత్ బ్రష్‌లు, ప్లాస్టిక్ ప్యాకెట్లు, పేన్ను లు ఇవన్నీ కూడా క్రూడ్ ఆయ్లు ల ను ంచే తయ్యా రమా తాల్లు ,'' అన్నాదు శ్రీ దాఖ.

పీల్లలందర్యూ ఒక్కసారిగా వ్యూ ట్లాడడానికి ప్రియు త్నించ డంతో తరగతిలో కాస్సేపు గందరగోళం నెలకొన్నది. ''అది ఎలా అంకుల్?'' ''మీరేం చెబుతున్నారు? టూత్ బ్రష్, పెన్ను చమురు నుంచి ఎలా తయ్యా రమతాల్లు ?''

''ఈ వస్తు వులన్నీ ప్లాస్టిక్ ను ంచే తయ్యా రమతాల్లు . ఒప్పికుంటార్లు కదా? ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించబడే పదార్థాలలో పెట్రోలియం చాలా ముఖ్యమైనది,'' అన్నాడు శ్రీ దాఖ.

''ఈ చమురు ఎప్పట్నించి ఉపయోఁగంలోవుంది అంకుల్?'' అని అడిగింది వీణ.

''దీని ఉపియ్రో గం చాలా పై ర్వకాలంలోనే ఆరంభవు య్లు ంది,'' అంటూ శ్రీ దాఖ ఇంకా ఇలా అన్నాత్ర: ''ఈజిప్షీయ్ను న్ల 'వు వీు్మ 'లవు అంటే వ్రూ నవ భౌతికదేహాలవు కుళ్ళిపోకుండా'పీచ'తో 'ఎంబావు ' చేశార్ర. 5,000 సింవత్సరాలకు పై ర్వవే సు వే రియు న్ల , బాబిలోనియు న్ల , అసెరియు న్ల -యు్రా గ్రాటిఖ సివీు పంలో భారీగా పేల్ల బికిన క్రూడ ఆయ్లు లవు , వీదు లు వేయు డానికీ, భవనాలుద ఢుంగా ఉండడానికీ ఉపియ్రో గించార్ర . క్రీ. పై . 2 000 సం.లో చైనాలో దీపాలకూ, ఇళ్ళను వెచ్చగా ఉంచుకోవడానికీ రిఫైండ్ క్రూడ్ ఆయిల్ ఉపయోగించారు.''

''అలాగా! చవు ర్ర ఆధు నిక కాలంలో కను గొనబడిందను కున్నాను . అంత ప్రాచీన కాలంలోనే ఉపయోగంలో ఉందన్న సంగతి తెలియనే తెలియదు!'' అన్నది సునీత ఆశ్చర్యంగా.

''ఇది నిజం తల్లీ! వు వు్మల్ని ఆశ్చర్యచకితు ల్ని చేసు మరెన్నో విషియ్రూ లు న్నాల్లు ,'' అన్నాత్ర శ్రీ దాఖ.



మహా లాక్టో తినండి
మమ్మీ డాడీలని
సింగపూర్ తీసుకువెళ్ళండి





మహాలాక్టో ర్యాపర్ల లోపల ముద్రించిన **MAHALACTO** అక్షరాలు అన్నీ సేకరించండి. ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి!



Bumper Prize - 5 Nos.
3 days/2 nights trip - stay, sight seeing for winners with their parents - to Singapore



First Prize - 300 Nos.
Nokia 1100 Mobile Phone



Second Prize - 5,000 Nos.
Trendy Wrist-watch



Third Prize - 10,000 Nos.
5-in-1 Games Set

MAHALACTO పదంలో 'A' అక్షరాలు ఎన్ని వున్నాయి 2 4 3 (సరైన సమాధానం టిక్ చెయ్యండి)

పేరు: ....

D.O.B: .... డోర్ నం ....

వీధి : ....

పట్టణం/గ్రామం: ....

జిల్లా: .... రాష్ట్రం: ....

పిన్‌కోడ్: .... ఫోన్: ....

పోస్ట్ చెయ్యవలసిన చిరునామా :

పోస్ట్ బాక్స్ నం: 1056, కీల్‌పాక్, చెన్నై - 600 010.

For more details log on to www.nutrinesweets.com

Terms and conditions: The offer is valid for all Indian residents. The offer is not open to employees of Nutrine Confectionery Company Pvt. Ltd. and Rediffusion DYR Pvt. Ltd. The stipulated number of original Mahalacto wrappers should be sent by ordinary post with name, age, date of birth & residential address along with PIN code & telephone number of the applicant. Finding the number of 'A's in the word 'Mahalacto' and collecting the wrapper with the complete letters to form 'MAHALACTO' are mandatory to participate in this offer. Offer valid from July 15 to September 15, 2005. The winners will be intimated by post, every 10 days from the start of the offer period. For the bumper prize winners and their parents, owning an Indian passport is mandatory. The bumper prizes cannot be transferred, and only the winners' parents are entitled to travel as escorts. The travel dates, airlines, pickup & drop, stay & sightseeing at Singapore shall be organised by Nutrine and the stipulated date will be applicable to all the 5 winners & their parents. The decision of mode of transport & hotel stay for 3 days & 2 nights will solely be at the discretion of Nutrine Confectionery. Bumper prize winners and their parents, travelling to Singapore, would be travelling at their own risk and Nutrine Confectionery would not be responsible for safety of the passengers or their luggage. The prizes are on all India basis. Nutrine Confectionery will not be responsible for any contestant's mail if it's lost in transit. Guarantee on gift articles lies entirely with the manufacturer of the gift articles and not with Nutrine Confectionery Private Limited. All entries and contest material will become the property of Nutrine Confectionery Company Private Limited. Cash in lieu of prizes will not be given. Winners should fill in a claim form while collecting the prizes at the respective dealer /distributor point. All decisions regarding the offer are solely at the discretion of Nutrine Confectionery Company Private Limited. No communication with regard to the contest will be entertained. All disputes shall be subject to Chittoor, A.P. jurisdiction only. Nutrine Mahalacto is also available without this offer.

* Offer till 15th September, 2005. Conditions apply.

CHANDAMAMA (TELUGU) SEPTEMBER 2005
REGD NO. TN/PMG(CCR)/590/03-05
REGD WITH REGISTRAR OF NEWSPAPERS FOR INDIA NO. 1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO. 37/03-05, FOREIGN - WPP NO. 37/03-05